తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-23- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 57 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్

- భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై కౌంటర్
- లీగల్ నోటీస్‌లకు భయపడేవాడిని కాదు
- రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కి చెప్పారు మల్లు భట్టి విక్రమార్క.

2లో



## ముఖ్యమంత్రి రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

- రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా
- ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత
- బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు.

2లో

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

- టీజీ టెట్ ఫలితాల్లో 33.98 శాతం అభ్యర్థుల ఉత్తీర్ణత
- జూన్ 18 నుంచి 30 వరకు జరిగిన పరీక్షలకు 1,37,429 మంది హాజరు
- మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడి

2లో




## ఆస్ట్రేలియాలో ఘనంగా బోనాల జాతర

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆస్ట్రేలియాలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. గత పన్నెండు సంవత్సరాలుగా మెల్‌బోర్న్ నగరంలో రాక్బ్యాంక్ దుర్గ మాత టెంపుల్‌లో మెల్‌బోర్న్ బోనాలు సంస్థ ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా జరిపారు. తెలంగాణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి బోనాలు, తొట్టెల సమర్పించుకుని తమ మొక్కును చెల్లించుకున్నారు.

2లో



## నగర వ్యాప్తంగా భారీ వర్షం

### అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మరికాసేపట్లో నగర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. జీహెచ్‌ఎంసీ సహా నగర పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురవనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.


2లో





## ఆ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- రోడ్డెక్కితే బండి ఆపేదే లేదిక!
- 61వ జాతీయ రహదారి విస్తరణకు పచ్చజెండా
- 2 వరుసల రహదారిని 4 వరుసలుగా విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- తగ్గిపోనున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ వరకు ప్రస్తుతం ఉన్న 2 వరుసల 61 జాతీయ రహదారిని 4 వరుసలుగా విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ పరిధిలో (మహారాష్ట్ర సరిహద్దు నుంచి నిర్మల్ వరకు) 53 కి.మీ. మేర 4 వరుసలుగా రహదారిగా తీర్చిదిద్దనున్నారు. ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తీరడంతో పాటు ప్రమాదాలు పూర్తిగా తగ్గిపోనున్నాయి. మహారాష్ట్ర నుంచి తెలంగాణ రాష్ట్రానికి రాకపోకలు మరింతగా పెరిగి, అన్ని రంగాల్లో అభివృద్ధికి అవకాశాలు రానున్నాయి.

నిర్మల్ జిల్లాలో ఇది వరకు ఉన్న 2 వరుసలుగా ఉన్న 61 జాతీయ రహదారిని 4 వరుసలుగా విస్తరించడంతో రవాణా సులభతరం అవుతుంది.

2లో

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు షాక్

- ఇక నుంచి ఇసుక ఉచితం కాదు - మరి ధరెంతో తెలుసా?
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ట్రాక్టర్ ఇసుక రూ.400, మట్టి రూ.100
- మహబూబ్‌నగర్ జిల్లా పాలనాధికారుల ఆదేశాలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తోంది. మొదటి దశలో ఎల్ 1 కింద ఒక్కో మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇళ్ల లేని వారికి ప్రొసీడిరగ్స్ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4,500 మంది లబ్ధిదారులకు మొదటి దశలో ఇళ్ల మంజూరు ఇచ్చారు. ఎల్ 2లో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున 49,000 ఇళ్లు మంజూరు చేశారు. నిర్మాణాల పురోగతి పెంచటానికి ఉచితంగా బేస్‌మెంట్‌కు మట్టి, ఇసుక ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నిర్మాణాలు ఇప్పటికే మొదలయ్యాయి. డబ్బులు ఇచ్చి ఇసుక, మట్టి కొని : తాజాగా ట్రాక్టర్ మట్టికి రూ.100, ఇసుకకు రూ.400 చెల్లించాలని జిల్లా పాలనాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

2లో



బుధవారం-23- జూలై 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ముఖ్యమంత్రి రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండిరగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడిరచారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)


గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోం శాఖలో చర్చలో ఉందని తెలిపారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా తాము మద్దతు కూడ పెడుతున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి సభ్యులను కలిసి మద్దతు అడగబోతున్నామని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క.
లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడిరచారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. జూన్ 18 నుంచి 30 వరకు నిర్వహించిన పరీక్షకు 1,37,429 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 33.98 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడిరచింది. టెట్ ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం ఆన్ లైన్ లో నేరుగా విడుదల చేశారు. పేపర్ 1,2 లకు ఏడు భాషల్లో పరీక్ష నిర్వహించారు. పేపర్ 1 పరీక్షకు 47,224 మంది హాజరైతే.. 29,043 మంది పాస్ అయ్యారు. పేపర్ 2లో మ్యాథ్స్ అండ్ సైన్స్ పేపర్ లో 48,998 మంది పరీక్ష రాస్తే 17,574 మంది క్వాలిఫై అయ్యారు. పేపర్ 2 లోని సోషల్ స్టడీస్ లో 41,207 మంది ఎగ్జామ్ రాస్తే 13,075 మంది ఉత్తీర్ణులయ్యారు. అధికారిక వెబ్‌సైట్ లో అభ్యర్థులు తమ ఫలితాలు చూసుకోవచ్చని అధికారులు తెలిపారు.




# ఆస్ట్రేలియాలో ఘనంగా బోనాల జాతర

(మొదటి పేజీ తరువాయి)

పోతురాజుల ఆట, పాటలు, యువకుల నృత్యాలతో దుర్గా మాత ఆలయంలో ఎంతో సందడి చేసారు. బోనాల పాటలకు చేసిన నృత్యాలకు భారత దేశానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రజలు కూడా నాట్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణలో ఎంతో ఘనంగా నిర్వహించబడుతున్న ఈ వేడుకలను అదే స్థాయిలో గత 12 సంవత్సరాలు గ నిర్వహిస్తున్న మెల్బోర్న్ బోనాలు సంస్థ నిర్వాహకులు తెలంగాణ మధు, రాజు వేముల, దీపక్ గద్దె, ప్రజీత్ రెడ్డి కోతిలను ఈ వేడుకలకు హాజరైన వివిధ సంఘాల నాయకులు అభినందించారు.




# నగర వ్యాప్తంగా భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హైదరాబాద్ పరిధిలోని నార్సింగి, గండిపేట్, మణికొండ, ఖాజాగూడ, షేక్‌పేట్, టోలీచౌకి, ఆరంఘర్, మైలారదేవిపల్లి, గోల్కొండ, అత్తాపూర్, రాజేంద్రనగర్, బార్కాస్, శివరాంపల్లె, కాటేదాన్, చంద్రాయన పల్లె, కాటేదాన్, శంకరగుట్ట తదితర ప్రాంతాల్లో రెండు గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు. ఇక ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు.
రాత్రి సమయంలోనూ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు సైబరాబాద్ పోలీసుల సైతం కీలక అడ్వైజరీ జారీ చేశారు. వాతావరణ సూచన దృష్ట్యా.. ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా, భద్రతా కారణాల దృష్ట్యా ఐటీ ఉద్యోగులు సాధ్యమైనంత వరకు ఇంటి నుంచే పని చేయాలని పోలీసులు సూచించారు. మరోవైపు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని చెప్పారు. అంతేకాదు.. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**ప్రభుత్వం అలర్ట్..**

భారీ వర్ష సూచన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ, పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, హైడ్రా అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అదే సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏవైనా సమస్యలుంటే.. జీహెచ్‌ఎంసీ హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు.



# ఆ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఆర్థిక వ్యవస్థ సైతం వృద్ధి చెందుతుంది. నిర్మల్ నుంచి భైంసా వరకు రహదారి పక్కన మంజులాపూర్, సిర్గాపూర్, చిట్యాల్, లోలం, కాల్వ క్రాస్‌రోడ్, దిలావర్‌పూర్ బస్టాండ్, గుండంపెల్లి ఎక్స్‌రోడ్, నసీరాబాద్, రాంపూర్, నర్సాపూర్(జి), తురాటి ఎక్స్‌రోడ్, నందన్, చాక్‌పెల్లి, బూర్గుపెల్లి(కె), అర్లి(కె) ఎక్స్‌రోడ్, కల్లూరు, వానల్‌పాడ్, తిమ్మాపూర్ ఎక్స్‌రోడ్, మాటేగావ్, భైంసా శివారు ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోతాయి.
నిర్మల్ నుంచి భైంసా వరకు చాలా ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థ లేక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కల్లూరు, చిట్యాల్, వానల్‌పాడ్, మాటేగావ్ సమీపంలోని



వాగులపై ఇరుకు వంతెనలు ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పనులు పూర్తి అయితే ఈ ఇబ్బందులు దూరం అవుతాయి.
నిర్మల్ నుంచి భైంసా మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో వెళ్తుంటారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు రహదారి వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. రహదారిపై చాలా చోట్ల మధ్యలో డివైడర్ లేకపోవడంతో రాత్రి టైంలో ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్ కారణంగా ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జాతీయ రహదారిని విస్తరించడంతో ఈ సమస్యలకు తెరపడుతుంది. ఈ జాతీయ రహదారిని 4 వరుసలుగా విస్తరించాలని కోరుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావుపటేల్‌తో పాటు ఎంపీ గోడం నగేశ్, సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించారు. నిర్మల్, ముథోల్ ఎమ్మెల్యేలు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నిర్మల్? జిల్లాలో 4 వరుసల 61 జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి అయితే ప్రమాదాలు పూర్తిగా తగ్గిపోతాయని, ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని వారు తెలిపారు.




# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక గ్రామకార్యదర్శులు, లేదా రెవెన్యూ ద్వారా అనుమతులు పొందాలని అందులో పేర్కొన్నారు. వీటి తరలింపునకు రవాణా చార్జీలు లబ్ధిదారుడే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. తొలుత అంతా ఉచితమని ప్రభుత్వాధికారులు తెలిపారు. ఇప్పుడు రుసుం చెల్లించాలంటున్నారు. ఇది తమకు భారమేనని లబ్ధిదారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులపై భారం : ఒక్కో ఇంటి నిర్మాణానికి 8ట్రాక్టర్ల ఇసుక, 8ట్రాక్టర్ల మట్టికి అధికారులు అనుమతి ఇవ్వనున్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఇసుక, మట్టి విషయంలో ఒక్కో లబ్ధిదారులకు రూ.4 వేల అదనపు భారం పడనుంది. ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లా వ్యాప్తంగా 53,500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు తెలిపింది. మొత్తం లబ్ధిదారుల మీద రూ.21.40 కోట్ల భారం పడనుంది. దీనికి అదనంగా ఒక్కో ట్రాక్టర్ ఇసుక రవాణా చార్జీ రూ.1000 నుంచి రూ.1500 వరకు గ్రామాల్లో ఉంది. మట్టి ఒక ట్రాక్టర్ తరలింపునకు రూ.600 వరకు నడుస్తోంది. ఒక్కోసారి ఛార్జీలు పెరగవచ్చు, తగ్గవచ్చు. 8 ట్రాక్టర్ల ఇసుక రవాణా చార్జీలు రూ.10 వేలు, మట్టికి 6 వేల వరకు లబ్ధిదారుడికి ఖర్చు అవ్వనుంది. జిల్లాపాలనాధికారుల నుంచి ఈ ఆదేశాలు వచ్చినా క్షేత్రస్థాయిలో ఇసుక, మట్టి గురించి దరఖాస్తులు ఎవరి వద్ద చేసుకోవాలి? ఎవరి నుంచి అనుమతి పొందాలన్నదానిపై ఇంకా స్పష్టత లేదని బాధ్యత గ్రామకార్యదర్శులదా లేకా రెవెన్యూ యంత్రాంగం చేతిలో ఉంటుందా స్పష్టత ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకముందుతో పోలిస్తే ధరలు ఇప్పుడు విపరీతంగా పెరిగాయని లబ్ధిదారులు వాపోతున్నారు. మొరం, సలాక, కంకర, సుతారి, కూలీ రేట్లు 40 శాతం మేర పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధరలు తగ్గకపోతే ఇంటి నిర్మాణం పూర్తిచేయడం తమ వల్ల కష్టమేనని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఇసుక లాంటివి ఉచితంగా ఇచ్చినా కూలీల ధరలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులకు నాలుగు దశలలో, ఇంటి నిర్మాణానికి రూ.లక్షలు చెల్లిస్తారు. లబ్ధిదారులకు కేటాయించిన నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమవుతాయి.





# ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉత్తమ డ్రైవింగ్ మెళకువలను అలవర చుకోవడం ద్వారా, ప్రమాదాల సంఖ్యను తగ్గించడం కోసం తద్వారా ప్రయాణికుల మన్ననలను పొందడం కోసం టీ.ఎస్. ఆర్టీసీ, ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఖమ్మం నూతన బస్ స్టేషన్ లో గల కాన్ఫరెన్స్ హాల్ లో ప్రారంభించింది. ఇట్టి శిక్షణా కార్యక్రమానికి రీజియన్ లోని డిపోల నుండి డ్రైవర్లు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ,. సరి రామ్ మాట్లాడుతూ, రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లో తెలియ జేయబడే సాంకేతిక అంశాలను అలవర్చుకునే డ్రైవింగ్లో మెలకువలను తెలుసుకుని ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాల్సిందిగా డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన, ఖమ్మం పట్టణ ట్రాఫిక్ ఏసీపి ఎన్ .శ్రీనివాసులు మరియు ట్రాఫిక్ సీ. ఐ,శ్రీ. బి.సత్య నారాయణ హాజరై, ట్రాఫిక్ నిబంధనలను గురించి మరియు వాటిని పాటించకపోవడం వల్ల జరుగుతున్న అనర్థాలు గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ రీజినల్ మేనేజర్, వి.మల్లయ్య పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతికి శ్రద్ధాంజలి

- **సంతాపం తెలిపిన సిపిఎం**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



సిపిఎం సత్తుపల్లి పట్టణ మరియు రూరల్ కమిటీల ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ సచితానందన్ కి శ్రద్ధాంజలి ఘటించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ అచ్చితానందన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రముఖ సిపిఐ(ఎం) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (102) సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఇన్ని సంవత్సరాల జీవించే వారిలో అరుదుగా ఈయన ఒకరు, గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తిరువనంతపురంలోని ఎస్.యు.టి ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు వైద్యులు తెలిపారు. వి.ఎస్. అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 200611 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. సిపిఎం వ్యవస్థాపకు లో ఒకరు, అనేక సంఘాలు నిర్మించారు, అనేక పోరాటాలు చేశారు. పేద కుటుంబంలో జన్మించి పోరాట యోదుడుగా మరణించాడు. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, శ్రమ జీవుల హక్కుల కోసం పోరాడిన, యోధుడు. కుల వివక్షత అంటరానితనంకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, పెత్తందారులు భూస్వాములకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలి మహిళ, ఐక్యం చేసి జాకెట్ హక్కు కోసం పోరాడే సాధించిన వారు. పదవులు కాదు, ప్రజలు శ్రమజీవుల ముఖ్యమని, భావించిన నాయకుడు. నీతి,నిజాయితీగా సోషలిస్టు లక్ష్యం కోసం పని చేశారు, నేటి తరానికి ఆదర్శనీయులు.1980 నుండి 1991 వరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీకి రెగ్యులర్ ఆహ్వానితులుగా ఉన్నారు. ఈయన లేని లోటు, కార్మిక కర్షక కష్టజీవులుకు తీరని లోటు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకుల రావుల రాజబాబు, సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, సిపిఎం నాయకులు కుమారస్వామి, వేలాద్రి సనందన్ రావు, చప్పిడి భాస్కర్, మిట్టపల్లి నాగమణి, గాయం తిరుపతిరావు, పెనుబల్లి మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావ్, డివిజన్ కమిటీ సభ్యులు, ఎలగం కృష్ణ, ఎలగం రాములు, రాంబాబు కండే సత్యం, కొవ్వారపు, లక్ష్మణ్ లక్ష్మీనారాయణ, భాగ్యమ్మ, రజిని, చెమట విశ్వనాథం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీకి బిజెపి సిద్ధం!

- **నంబూరి రామలింగేశ్వరరావు**
- **ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలో ఉన్న 20 జెడ్పిటిసి 288 ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ కసరత్తు ప్రారంభించిందని బలమైన అభ్యర్థులను అన్ని స్థానాలలో నిలిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికలలోనే కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో లోపాయికార ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తే మీ మండలాలలో జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను మీ వారికి కేటాయిస్తామని చీకటి ఒప్పందం కుదుర్చుకొని గెలుపును కొనుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఇంటికి మోడీ సంక్షేమ పథకాలు చేరాయని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రులు కూడా మోడీ సంక్షేమ పథకాలు అనుభవిస్తున్నారని ప్రతి పల్లెలో సిసి రోడ్లు వీధి దీపాలు మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ రైతు వేదికలు స్మశాన వాటికలు ఆయుష్మాన్ భారత్ ముద్ర లోన్స్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేద వారికి చేరాయని ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీ నుంచి చాలామంది బిజెపిలో చేరి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయటానికి రాష్ట్ర పార్టీని సంప్రదిస్తున్నారని తెలియజేశారు.

సత్తుపల్లి నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నంబూరి మాట్లాడారు.

ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు మండల అధ్యక్షుడు సాలి శివ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రెహమతుల్లా మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరస రాంబాబు యువ మోర్చా జిల్లా కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ పట్టణ కార్యదర్శి సీనియర్ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

- **మంత్రులను,అధికారులను ఆహ్వానించిన ఐజెయు నేతలు**
- **సభకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులంతా తరలి రావాలని విజ్ఞప్తి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజెఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో కోరారు.ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశేట్టి అనుదిప్,జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సభకు వైరాలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంగళవారం వైరాలో శభరి గార్డెన్ లో సభవేధికను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ను కలిసి వారిరువురిని విశిష్ట అతిధులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా సమాచార , పౌరసంబంధాల శాఖ అధికారి ఎండి గౌస్ అలీని కూడా అతిధిగా ఆహ్వానించామన్నారు. గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్, జిల్లా నాయకులు మైస పాపారావు,

నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్,జనార్ధన చారి,కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ ,బుర్రి శ్రీనివాస్ ,వైరా ఆహ్వాన కమిటి అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి రాజారావు, ఎన్ టి వి శ్రీను,ఐ న్యూస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మనం ఎక్కడున్నాం?

మహాత్ముల యోచన
దేశానికి ఏమిస్తుంది?
రాజకీయ స్థిరత్వం!
ఆర్థిక ప్రగతి!
సామాజిక చైతన్యం!

సాంస్కృతిక మార్పు!

దురాత్ములు స్వార్థంతో
దేశానికి ఇచ్చేదేమిటి?
మత మారణహోమం!

మూఢత్వప్రోత్సాహం!
కార్పొరేట్ల కు కలిమి
యుద్ధం,రోగాల భయం!

మనం ఎక్కడున్నాం?

మహాత్ముల యోచనా?
దురాత్ములస్వార్థమా?

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్



# మీసేవ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా ముళ్ళపాటి సీతారాములు..

- **జిల్లాలో ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీసేవ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ హాజరయ్యారు. ఆయనతో పాటు సమావేశానికి ఖమ్మం జిల్లాలోని మీ సేవ ఆపరేటర్లు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో మీసేవ అసోసియేషన్ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీ తొలి మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుని జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జిల్లాలో మీసేవలో ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు శక్తిమేరకు పనిచేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు టీఎంజెఎఫ్ హన్మకొండ పట్టణ కమిటీ ఎన్నిక

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజెఎఫ్) హన్మకొండ పట్టణ కమిటీని జూలై 24న గురువారం ఉదయం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ పట్టణానికి చెందిన మాదిగ, మాదిగ అనుబంధ కులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు.

మీడియా స్వేచ్ఛను కాపాడుతూ, మాదిగ కులాల హక్కుల పరిరక్షణతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం తహతహలాడుతున్న టీఎంజెఎఫ్, జిల్లాలో సంఘటిత శక్తిగా ముందుకు సాగేందుకు పట్టణ కమిటీ ఏర్పాటును కీలక దశగా భావిస్తోంది. ఈ కమిటీ ద్వారా స్థానిక సమస్యలపై గళం వినిపించే వేదికను కల్పించనున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సందేల రాజు ,కార్యదర్శి కోడెపాక భాస్కర్ పాల్గొననున్నారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి మరింత సమాచారం కోసం క్రింది నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.పెండ్యాల సుమన్ - 83745 42965,కోడెపాక భాస్కర్ -98668 99601.

# బిఆర్ఎస్ పార్టీ నష్కల్ గ్రామ ఇంచార్జ్‌గా అరూరి రవిచందర్ నియామకం

- **బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తా**
- **అరూరి రవిచందర్**

**చిల్పూర్, తెలంగాణ ముచ్చట్లు:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామ ఇన్చార్జ్‌గా అరూరి రవిచందర్‌ను నియమిస్తూ కొత్త బాధ్యతలు అప్పగించింది. ఈ నియామకాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య స్వయంగా ఖరారు చేశారు.

ఈ సందర్భంగా అరూరి రవిచందర్ మాట్లాడుతూ, “డాక్టర్ రాజయ్య నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత, ప్రజల సేవే నా ధ్యేయం. పార్టీ లక్ష్యాల సాధన కోసం నిబద్ధతతో పని చేస్తాను” అని స్పష్టం చేశారు.

రవిచందర్ నియామకం వల్ల నష్కల్ ప్రాంతంలో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, బీఆర్ఎస్‌కు ఇది మరింత బలాన్నిస్తుంది అని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.



# టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్‌కు అభినందనలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్ బంజారాహిల్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నమిండ్ల అఖిల్, కృష్ణ పటేల్, వంశీదాస్, రవితేజ, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, రాజకుమార్, కిరణ్ తదితరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.పార్టీలో ఈ నూతన బాధ్యతలతో మరింత సేవలందించాలని కోరుతూ అభిమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

బుధవారం-23- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

- **కేంద్ర ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో చర్యలు తీసుకుంటున్నదిగా వివరణ**

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**




తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మంగళవారం లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్ సమాధానం ఇచ్చారు.పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపై కేంద్రం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

ప్రస్తుతం అమలులో ఉన్న కార్యాచరణ ప్రణాళికల పురోగతిపై త్వరలో మరింత సమాచారం వెల్లడిస్తామని, దేశవ్యాప్తంగా పారిశ్రామిక కనెక్టివిటీని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, తెలంగాణలో పారిశ్రామిక వృద్ధికి కేంద్రం మరింత సహకరించాలని కోరారు. పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు ద్వారా ప్రాంతీయ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.





# మార్షల్ ఆర్ట్స్ లో జాతీయ అవార్డు అందుకున్న మాస్టర్ ఎర్ర రమేష్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

మార్షల్ ఆర్ట్‌స్‌లో నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో సత్కారానికి అర్హుడైన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన మాస్టర్ ఎర్ర రమేష్‌కు "నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు" లభించింది. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన రమేష్ ప్రస్తుతం రెడ్ స్టార్ కుంగ్ ఫూ ఇండియా సంస్థలో మంకీ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ నిపుణుడిగా కొనసాగుతున్నారు. విజయవాడలోని గుజుల సరలా దేవి ఫంక్షన్ హాల్‌లో వైఎంకే అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో, ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ భానుచందర్ చేతుల మీదుగా ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందజేశారు. మార్షల్ ఆర్ట్స్ విభాగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెడ్ స్టార్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ బి .వెంకట బాబు, ఎర్ర రమేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఇది యువ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. గ్రామస్థులు, శిష్యులు, మిత్రులు ఈ గౌరవం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రమాద భీమా ద్వారా బాధిత కుటుంబానికి రూ.20 లక్షల చెక్

- **తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గార్ల బ్రాంచ్‌లో అవగాహన సదస్సు**

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గార్ల బ్రాంచ్ పరిధిలో ఇన్సూరెన్స్ స్కీమ్స్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో, ప్రమాద భీమా ద్వారా మృతి చెందిన ఖాతాదారుని కుటుంబానికి రూ.20 లక్షల చెక్‌ను అందజేశారు. గత 9 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కట్టబోయిన వెంకటరత్నం తరుపున ఆయన తండ్రి బిక్షంకు (నామినీ) ఈ చెక్కును వరంగల్ రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా ఏజీఎం చైతన్య కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత భద్రత కోసం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి లావుడియా రాజు నాయక్, బ్రాంచ్ మేనేజర్, ఏపీఎంలింక్ సంస్థ ప్రతినిధులు శోభన్, రంజిత్, బ్యాంకు మిత్ర మంజుల, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.చెక్కు అందుకున్న బిక్షం, ఈ సమయంలో మద్దతుగా నిలిచిన బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన భీమా పథకాలు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# చైతన్య విప్లవకెరటం దాశరథుడు

నిజాం పరిపాలన నుంచి విముక్తి
కలిగించి
తెలంగాణ నేలపై తేజమై ఉదయించి
సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని
జైలు జీవితాన్ని గడిపిన స్వాతంత్ర్య
సమరయోధుడు

స్వరాజ్య సాధనకై ప్రళయకాల రుద్రుని
రూపమెత్తి
పీడిత జనులను జాగ్రత్త పరిచిన
ప్రాతఃస్మరణీయుడు
రాచరికపు ఆకృత్యాల అంతం కోసం
తిరుగబడి
రుద్రవీణ మీటి అగ్నిధారలు కురిపించిన
ఘనుడతడు

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని
నలు దిశల ఎలుగెత్తి సగర్వంగా
చాటినాడు

సామాజిక దురాగతాలపై ఉక్కు పాదాన్ని
మోపి
మహోంద్రయానికై పరితపించిన
మహానుభావుడు

ధనవంతుల దుర్మార్గాలను ధ్వంసం
చేస్తూ
భూస్వాముల దౌర్జన్యాలను
ఎండగడుతూ
తెలంగాణలో గడ్డి పోచకూడా
గాండివమేనని
జాతి చైతన్యానికి విప్లవ కెరటమైనాడు

తెలుగు వెలుగును వినీల ఆకాశంలో
విహరింపచేసి
పద్యాలు పాటలు గజల్లు వ్రాసి పలువురిని
మెప్పించారు
అభ్యుదయ సాహితీ సంప్రదాయాల
సారథిగా

రాచరిక వ్యవస్థను ఎదిరించి ప్రాంతీయ
పౌరుషాన్ని ఎలుగెత్తి చాటిన....
దాశరథి...
మీరు చూపిన పథమే మాకందించింది
తెలంగాణ నిధి
అందుకే మీకు నీరాజనాలు అర్పిస్తుంది
తెలగాణ జనమహోదధి.

రచయిత :

జక్కు కృష్ణమూర్తి గౌడ్,
తెలుగు భాషోపాధ్యాయుడు,
ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల
కరీంనగర్.
9912328949
9059674541

# వాట్సాప్‌లో ఎమోజీ పెట్టినందుకు హత్య



**సూర్యాపేట:** జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. వాట్సాప్‌లో ఎమోజీ పెట్టినందుకు వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వచ్చే నెల ఆగస్టు 3న జిల్లాలో పద్మశాలి కులసంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో శ్రీరాముల రాములు, ఎలగందుల సుదర్శన్ అనే వ్యక్తుల మధ్య పోటీ జరుగనుంది. ఈ ఎన్నికల నేపథ్యంలోనే గత అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా శ్రీరాముల రాములు వాట్సాప్‌లో పోస్టులు పెట్టారు. అయితే, అప్పం శ్రీనివాస్‌కు మద్దతుగా మానుపూరి కృపాకర్ అనే వ్యక్తి ఎమోజీతో ఆ పోస్టుకు రిప్లై ఇచ్చారు. దీంతో మానుపూరి కృపాకర్‌పై శ్రీరాముల రాములు వర్గం దాడి చేసింది. ఈ దాడిలో మానుపూరి కృపాకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. మానుపూరి కృపాకర్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వర్గాల మధ్య ఏలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు హై అలర్ట్ అయ్యారు.

# ఉన్నత విద్యపై కృత్రిమ మేధస్సు ( ఏఐ) ప్రభావాలు ఎలా ఉండబోతున్నాయి..?

- **చాట్- జీపీటీ వంటి ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ప్రమేయం పెరుగుతున్నందున కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?**
- **లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉన్నత విద్యపై కృత్రిమ మేధ ( ఏఐ ) ప్రభావాలు ఎలా ఉండనున్నాయి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సోమవారం ప్రశ్నించారు. చాట్ జీపీటీ ఏఐ ఆధారిత సాఫ్ట్ వేర్ ప్రమేయం పెరుగుతున్నందున తీసుకున్న చర్యలు ఏంటి..? అని లిఖితపూర్వకంగా కోరారు. దీనికి కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుఖాంత ముజుందార్ సమాధానమిచ్చారు.

* విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020ని ప్రారంభించింది. విద్యార్థులలో ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సు, పర్యావరణ విద్య, ప్రపంచ పౌరసత్వ విద్య (జిసిఈడి) మొదలైన సమకాలీన విషయాలను ప్రవేశపెట్టాలని భావిస్తోంది.

* వాతావరణ మార్పు, డిజిటల్ మార్కెట్ విస్తరణ, కృత్రిమ మేధస్సు పెరుగుదల వంటి వేగవంతమైన మార్పుల కారణంగా బలమైన పరిశోధనా పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం కూడా ఎన్ఈపీ లక్ష్యం.

* సాంకేతిక విద్యలో ఏఐను ప్రోత్సహించడానికి..ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) ఐటీ ప్రోగ్రామ్‌లకు జోడించింది. మెకానికల్, సివిల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వంటి నాన్‌కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్ ల కోసం ప్రత్యేక ఏఐ కోర్సులు రూపొందించబడ్డాయి.

* ఇవి వాటి రంగాలలో అల్ అప్లికేషన్‌లను ఏకీకృతం చేస్తాయి. 2021లో డేటా సైన్స్ కోసం ఒక నమూనా పాఠ్యాంశాలను సిద్ధం చేసింది. అధ్యాపకులు కొత్త టెక్నాలజీలతో ముందుకు సాగడానికి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను కూడా నిర్వహిస్తున్నాం.

* విద్యా మంత్రిత్వ శాఖ యొక్క స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్ (ఎస్ డబ్ల్యూ ఏవైఏఎం) 110 కి పైగా ఉచిత ఏఐ సంబంధిత కోర్సులను అందించింది. వీటిని ఐఐటీలు, ఐఐఎస్సి వంటి ప్రముఖ సంస్థలు నిర్వహిస్తాయి. ఇప్పటి వరకు 41.2 లక్షలకు పైగా విద్యార్థులు ఈ కోర్సులలో చేరారు.

* 202324 ఆర్థిక సంవత్సరం నుండి 202728 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం రూ. 990 కోట్ల వ్యయంతో ఆరోగ్యం, వ్యవసాయంపై కృత్రిమ మేధస్సులో మూడు కేంద్రాల ( సీఈఓ ఈఎస్)ఏర్పాటుకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

* భారత ప్రభుత్వం మార్చి 7, 2024న "ఇండియా ఏఐ " మిషన్‌ను ప్రారంభించింది. కృత్రిమ మేధస్సులో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచాలనేది లక్ష్యం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ( ఎంఎం టిటిపి)ని అమలు చేస్తున్నాం. విద్యా మరియు వృత్తిపరమైన పద్ధతులలో బాధ్యతాయుతంగా అధ్యాపకులను సిద్ధం చేసేలా వ్యవస్థను నడుపుతున్నాం.

# సహాయం లోనే సంతృప్తి ఉంటుంది

- **వైష్ణవి మిల్క్ అధినేత భూతాడ మురళీధర్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





సహాయం చేయడంలోనే జీవితంలో సంతృప్తి ఉంటుందని స్థానిక వైరాలోని వైష్ణవి మిల్క్ ప్రొడక్ట్స్ యజమాని భూతాడ మురళీధర్ తెలిపారు.

మంగళవారం వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ ఎల్ నవీన జ్యోతి అధ్యక్షతన జరిగిన బాలికల ఏకరూప దుస్తుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ,వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికలకు తమ సంస్థ ద్వారా ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడంలో చాలా సంతోషం ఉన్నదని, ఇతరులకు సహాయం చేయడంలోనే చాలా ఆనందంగా ఉంటుందని తెలిపారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు చక్కగా చదువుకొని కళాశాలకు, కుటుంబానికి మంచి పేరు సంపాదించాలని ,ఈ విద్యా సంవత్సరంలో మంచిగా చదివి అత్యుత్తమ మార్కులు సంపాదించిన ,జిల్లా మరియు కళాశాల విద్యార్థులకు తమ సంస్థ ద్వారా ఉచిత పారితోషకం అందజేస్తామని సభాముఖంగా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎల్లప్పుడూ తాము సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న బీద విద్యార్థులకు ఉచిత యూనిఫాం గురించి మురళీధర్ ని అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి సహకారం అందజేసినందుకు తమ కళాశాల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలపై చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అతిధులుగా దుర్గాలాల్ ,అక్కిరాజు రామారావు, కళాశాల సీనియర్ అధ్యాపకులు వీరాస్వామి, కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా కళాశాల ఆంగ్ల అధ్యాపకులు మేదర వెంకట ముత్యం ఆలపించిన గేయాలు అతిధులను మరియు విద్యార్థులను చాలా చక్కగా ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- **యువజన సంఘాల డిమాండ్**

**సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు:**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాస్‌పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు గోపాలకృష్ణ, నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్య, వైద్యం, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే ప్రజలకు సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల వారు మెదక్, సిద్దిపేట, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జహీరాబాద్‌లో పాస్‌పోర్ట్ కేంద్రానికి అనుమతి ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు అక్కడ ఎటువంటి సేవలు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సంగారెడ్డి జిల్లా ఆదాయ పరంగా రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉన్నా అభివృద్ధి నిధుల కేటాయింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తారతమ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మెట్రోరైల్‌ను సంగారెడ్డి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని మెట్టు శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో దశరథ్, అన్వర్, సతీష్‌గౌడ్, బస్వరాజ్, దశరథ్ రాజ్, బంటి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రిజ్‌లో పెట్టిన మటన్ తిని ఆర్టీసీ ఉద్యోగి మృతి

- **వనస్థలిపురంలో విషాదకర సంఘటన**
- **మరో ఏడుగురికి అస్వస్థత**

హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ ఎంత ఘనంగా నిర్వహిస్తారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక్కడ బోనాల వేడుకల్లో పాల్గొనడం కోసం ఎక్కడెక్కడో ఉన్న బంధు మిత్రులు తరలి వస్తుంటారు. అలానే ఓ ఆర్టీసీ ఉద్యోగి కూడా ఎంతో సంతోషంగా బోనాల పండుగ చేసుకున్నారు.బంధుమిత్రులను పిలిచి వారికి విందు ఇచ్చారు. భోజనంలో చికెన్, మటన్ వడ్డించారు. పండుగ అయిపోయింది. బంధువులు కూడా వెళ్లిపోయారు. అయితే పండుగ నాడు చేసిన మటన్ కాస్త మిగిలింది. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టి మరుసటి రోజు తిన్నారు. ఇంకేముంది.. అలా మటన్ తిన్న వారంతా అస్వస్థతకు గురి కాగా..సదరు ఆర్టీసీ ఉద్యోగి చనిపోయారు. ఈ విషాదకర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.ఈ సంఘటన హైదరాబాద్, వనస్థలిపురంలో వెలుగు చూసింది. శ్రీనివాస్ అనే ఆర్టీసీ ఉద్యోగి ఒకరు ఫుడ్ పాయిజన్ కారణంగా మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చికిత్స పొందుతున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.. రజిత(38), జశ్విత(15), గౌరమ్మ(65), లహరి(17), సంతోష్ కుమార్(39), రాధిక(38), బేబీ కృతంగా (7).. వీరంతా బోనాల పండగ నాడు.. వండి, ఫ్రిజ్‌లో పెట్టిన మటన్, బోటి, చికెన్ తినడం వల్ల అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది.ఈ ఘటనలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని చింతలకుంటలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి.. చికిత్స పొందుతున్నారు. అయితే వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వీరు మటన్ తిన్న రోజే అస్వస్థతకు గురయ్యారా.. లేక మరుసటి రోజు ఇలా ఆస్పత్రి పాలయ్యారా.. ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలు ఏంటి అని విచారించే పనిలో ఉన్నారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా దీనిపై స్పందిస్తేనే అసలేం జరిగింది అనే దానిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఖాళీ కడుపుతో వీటిని తింటున్నారా..?



మీరు కూడా మీ రోజును స్వీట్లతో ప్రారంభిస్తారా? ఖాళీ కడుపుతో స్వీట్లు తింటూ సమయాన్ని ఆస్వాదిస్తారా..? అయితే.. మీకో షాకింగ్ న్యూస్. ఈ అలవాటు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే తీపి పదార్థాలు తినడం చాలా మంది దినచర్యలో భాగం.. అది టీ అయినా.. బిస్కెట్లు లేదా స్వీట్.. లేదా బ్రెడ్ జామ్ వంటి తేలికపాటి తీపి ఏదైనా కావచ్చు.. కానీ ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం నిజంగా సురక్షితమేనా? ఇది సాధారణ అలవాటు అనుకోవచ్చా..? లేదా ఆరోగ్యానికి హానికరమా? ఏ విధంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది..? ఇటీవలి పరిశోధన.. వైద్య నిపుణుల అభిప్రాయం దీనిపై చాలా దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. శరీరం ఖాళీ కడుపుతో స్వీట్లు (గ్లూకోజ్ లేదా ఫ్రక్టోజ్) తీసుకున్నప్పుడు, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ పెద్ద మొత్తంలో విడుదలకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ప్రమాదం పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి వ్యాధులకు కారణమవుతుంది. ఈ అలవాటు చాలా కాలం పాటు కొనసాగితే, అది జీవక్రియ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల మీకు తక్షణ శక్తి.. మంచి అనుభూతి లభిస్తుందని.. కానీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని.. Rమీా హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తున్నారు. కానీ కొంతకాలం తర్వాత రక్తంలో చక్కెర తగ్గినప్పుడు, మీరు అలసట, చిరాకు, తక్కువ శక్తి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. దీనిని షుగర్ క్రాష్ అంటారు. ఇది రోజు సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. కొంతమంది నిపుణులు దీనిని రియాక్టివ్ హైపోగ్లైసీమియా అని పిలుస్తారు.. దీనిలో రక్తంలో చక్కెర మొదట పెరుగుతుంది. తరువాత చాలా వేగంగా తగ్గుతుంది. స్వీట్లలో ఉండే ప్రాసెస్ చేసిన చక్కెర ఖాళీ కడుపుతో తీసుకుంటే గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల కడుపులోని మంచి బ్యాక్టీరియా సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల శరీరంలో వాపు, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఉదయం సమయం జీర్ణవ్యవస్థకు చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో ప్రాసెస్ చేసిన లేదా శుద్ధి చేసిన చక్కెరను నివారించడం మంచిది.





# చక్కెరకు బదులు ఇవి వాడుతున్నారా?

శరీరంలో చక్కెర మోతాదు తగ్గించుకునే ప్రయత్నంలో చాలామంది స్వీట్నర్లను ఆశ్రయిస్తుంటారు. అయితే, 'ఎరిత్రిటాల్' వంటి కొన్ని స్వీట్నర్లు ఆరోగ్యానికి హానికరం కావచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. వీటి వినియోగం గుండె, మెదడుకు సంబంధించిన తీవ్ర సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ ఫ్రీ పేరుతో దొరికే స్వీట్నర్స్ లో ఉండే ఈ ప్రమాదకర పదార్థం ప్రాణాలకు డేంజర్ కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం బారిన పడినవారు, బరువు తగ్గాలనుకునేవారు చక్కెర వాడకాన్ని తగ్గించడం సర్వసాధారణం. ఈ క్రమంలో, చాలామంది రుచి కోసం కృత్రిమ తీపి పదార్థాలు (స్వీట్నర్స్) వాడుతున్నారు. అయితే, అన్ని స్వీట్నర్లు సురక్షితం కాదని, ముఖ్యంగా 'ఎరిత్రిటాల్' అనే ఒక రకం స్వీట్నర్ ప్రాణానికే ప్రమాదకరమని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. దీని వాడకం వల్ల గుండెపోటు, మెదడు స్ట్రోక్ వచ్చే ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఏంటీ ఎరిత్రిటాల్? ఎందుకు ప్రమాదం? ఎరిత్రిటాల్ అనేది తక్కువ కేలరీలు ఉండే ఒక స్వీట్నర్. దీన్ని షుగర్-ఫ్రీ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, కీటో డైట్ స్నాక్స్‌లో ఎక్కువగా వాడుతుంటారు. ఇది సాధారణ చక్కెరలాగే తీపిగా ఉన్నప్పటికీ, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. అందుకే డయాబెటిస్ ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు దీనిని ఎక్కువగా వినియోగిస్తారు. అయితే, ఎరిత్రిటాల్ సురక్షితం కాదని పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. యూనివర్సిటీ ఆఫ్ కొలరాడోకు చెందిన నిపుణులు జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ మెదడులోని కణాలను దెబ్బతీస్తుందని, మెదడుకు రక్త సరఫరా చేసే నాళాలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని తేలింది. దీన్ని వాడిన మూడు గంటల్లోనే శరీరంలో ఈ మార్పులు కనిపించడం గమనార్హం. సోడా తీసుకున్నప్పుడు ఎలాంటి నష్టం జరుగుతుందో, ఎరిత్రిటాల్ కూడా అంతే స్థాయిలో డ్యామేజ్ చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. గుండెపోటు, స్ట్రోక్ ముప్పు: ఎరిత్రిటాల్ వాడకం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు తగ్గిపోతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలు వెడల్పుగా ఉండటానికి, రక్త సరఫరా సజావుగా సాగడానికి తోడ్పడుతుంది. ఇది తగ్గడం వల్ల రక్తనాళాలు కుచించుకుపోయి, రక్తం గడ్డకట్టే సమస్యలు తలెత్తుతాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ స్థాయిలు పెరిగి శరీర కణాలు దెబ్బతింటాయి. క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, అమెరికాలో 4 వేల మందిపై జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ తీసుకుంటున్నవారిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. కేవలం 30 గ్రాముల ఎరిత్రిటాల్ వినియోగం కూడా ప్రమాదకరమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆ నలుగురిలో మీరున్నారా..?




అప్పటిదాకా బాగానే ఉంటారు. మనతో నవ్వుతూ మాట్లాడతారు. ఇంతలోనే పక్షవాతం బారిన పడ్డారనే సమాచారం మనల్ని దిగ్భ్రాంతికి గురి చేస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్ అంటే నూటికో కోటికో వచ్చే జబ్బు కాదు. ప్రతి నలుగురిలో ఒకరికి వచ్చే ప్రమాదం ఉంది. ఆ నలుగురిలో మీరున్నారా? అది తెలుసుకోవడం ఎలా? ఇంతకీ మీ బ్రెయిన్ భద్రమేనా? దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరు పక్షవాతం బారిన పడుతున్నారు. గత 20 ఏళ్లలో దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు డబుల్ అయ్యాయి అంటే.. మెదడుకు డేంజర్ బెల్స్ ఏ స్థాయిలో మోగుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్.. మన దేశంలో కోట్లాదిమందిని పీడిస్తున్న వ్యాధి. ప్రతి 20 సెకండ్లకు ఒకరికి పక్షవాతం వస్తుందని, ఏటా దాదాపు 18 లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురౌతున్నారని మీకు తెలుసా? దీనికి సంబంధించి అనేక రకాల చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటి మీద అవగాహన లేక ఎంతోమంది ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఒక శాతం మంది మాత్రమే మెరుగైన వైద్యంతో బయటపడుతున్నారు. అసలు బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, జన్యుపరమైన కారణాలు, ఒబేసిటీ, హై బీపీ, డయాబెటిస్, స్మోకింగ్ వంటివి ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డ్రింకింగ్, అన్‌హెల్తీ ఫుడ్ హ్యాబిట్స్ కూడా ఇబ్బందికరంగా మారయంటున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురయ్యేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇందులో 25శాతం మంది 40 ఏళ్ల లోపువారే అవ్వడం మరింత ప్రమాదకరం అంశం. ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికే వచ్చే ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఇప్పుడు చిన్న వయసు వారికి కూడా రిస్క్ ను పెంచేసింది. 20 ఏళ్లతో పోల్చితే పక్షవాతం కేసులు రెట్టింపు అయ్యాయని రిపోర్టులు తెలుపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రమాదకరంగా మారుతున్న వ్యాధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ప్రధానంగా ఉండడం ఆందోళనకు గురి చేస్తోంది. మెదడుకు రక్త సరఫరా అకస్మాత్తుగా ఆగిపోవడం లేదా మెదడులోని రక్తనాళాలు పగిలిపోవడంతో బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. దీంతో మెదడులోని కణాలు చనిపోయి.. ఏదో ఒక అవయవం చచ్చుబడిపోవడం లేదా చనిపోయే అవకాశం ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన ఒక్క నిమిషంలోనే, బ్రెయిన్‌లో 20 లక్షల న్యూరాన్స్ చనిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

# బెల్లీ ఫ్యాట్ తగ్గించే దాల్చినచెక్క..!



బరువు తగ్గడం, ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవడం ఎంతోమందికి ఒక సవాలుగా మారింది. వ్యాయామాలు, యోగా వంటివి దైనందిన జీవితంలో భాగం చేసుకుంటున్నా, ఆహార నియమాలు పాటించడం అంతే ముఖ్యం. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, బరువు తగ్గేందుకు సహాయపడే కొన్ని ప్రత్యేక పదార్థాలను డైట్ లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి అద్భుతమైన పదార్థమే మన వంటింట్లో నిత్యం వాడే దాల్చిన చెక్క. ఈ సుగంధ ద్రవ్యం కేవలం రుచికే కాదు, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చినచెక్కను సరైన పద్ధతిలో ఎలా ఉపయోగించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. దాల్చినచెక్కలో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇది ఆకలిని నియంత్రించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేయడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మెటబాలిజంను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు, ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ క్యాన్సర్ గుణాలు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యంగా ఉండటానికి అన్ని విధాలుగా తోడ్పడుతుంది. దాల్చినచెక్క నీళ్లు: ఒక లీటర్ నీటిని బాగా మరిగించి, అందులో రెండు దాల్చిన చెక్క ముక్కలు లేదా రెండు టీస్పూన్ల దాల్చినచెక్క పొడి వేయాలి. పది నిమిషాలు మరిగించి, నీటి రంగు మారిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి వడగట్టాలి. ఈ నీటిని ఒక బాటిల్‌లో పోసుకుని రోజంతా అప్పుడప్పుడూ తాగాలి. ఉదయం పరగడుపున తీసుకుంటే మరింత మంచి ఫలితం ఉంటుంది. అల్లం, దాల్చినచెక్క డ్రింక్: ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, రెండు దాల్చినచెక్క ముక్కలు, ఒక చిన్న అల్లం ముక్క వేయాలి. నీరు మరుగుతుండగానే పావు టీస్పూన్ గుగ్గుల పొడి (శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది), పావు టీస్పూన్ గార్సినియా పొడి (మలబార్ చింతపండు) లేదా మాంగోస్టీన్ పొడి కలపాలి. ఈ పదార్థాలన్నీ కలిపి మరిగించిన తర్వాత, నీటిని వడగట్టి చిటికెడు పసుపు (బరువు తగ్గించే కర్ క్యుమిన్ ఉంటుంది) కలపాలి. ఈ డ్రింక్‌ను నెల రోజుల పాటు ప్రతి రాత్రి పడుకునే ముందు తాగితే బెల్లీ ఫ్యాట్ వేగంగా కరిగిపోతుంది. వంటల్లో దాల్చిన చెక్క పొడి: రోజువారీ వంటల్లో, సలాడ్స్, టీలలో దాల్చినచెక్క పొడిని కలుపుకోవడం ద్వారా కూడా బరువు తగ్గవచ్చు. ఇది కేవలం ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, వంటలకు అదనపు రుచి, సువాసనను అందిస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉన్నవారికి గుండె జబ్బులు, మధుమేహం, ఆస్తమా వంటివి వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఈ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు, బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవచ్చు.

# వ్యాధుల్ని నయం చేసే కరక్కాయ..!




కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతదావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పి పన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు. కరక్కాయను ఆయుర్వేదంలో విరివిగా ఉపయోగిస్తారు. ఎన్నోఔషధ గుణగణాలు కలిగిన కరక్కాయలో చలవ చేసే గుణం ఉంది. ఇది పైత్యాన్ని హరిస్తుంది. దగ్గుతో బాధపడేవారు చిన్న కరక్కాయ ముక్కను బుగ్గన ఉంచుకుంటే ఉపశమనం కలుగుతుంది. కరక్కాయ దీర్ఘకాలిక దగ్గుకు మంచి పరిష్కారం. చిన్న పిల్లలకు కూడా కరక్కాయ పొడి పాలలో కలిపి తినిపించవచ్చు. దీంతో జలుబు, దగ్గు తగ్గిపోతుంది. కరక్కాయ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు కూడా ఇది తోడ్పడుతుంది. త్వరగా ఆహారం జీర్ణం అవుతుంది. అంతేకాదు ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ కరక్కాయను తీసుకుంటే చర్మ సంబంధిత సమస్యలు తగ్గిస్తుంది. ప్రధానంగా దురదలు, ఎగ్జిమా వ్యాధి కూడా ఇది మంచి రెమిడీ. కరక్కాయతో చర్మ సౌందర్యాన్ని కూడా పెంచుకోవచ్చు. అంతేకాదు కరక్కాయ పొడిని ముఖానికి అప్లై చేస్తే కూడా మొటిమలు మాయం అవుతాయి. ముఖం కాంతి వంతంగా మారిపోతుంది. కరక్కాయ ముక్కలను నీళ్లలో నానపెట్టి, ఆ నీటిని తాగితే గుండెకు బలం. వాంతులవుతున్నప్పుడు కరక్కాయ పొడిని మంచి నీళ్లలో కలిపి తీసుకుంటే తగ్గుతాయి. కరక్కాయలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషాలను బయటకు పంపించేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతదావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పి పన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు.

# ఈ పండు తింటే అరగంటలో కడుపు క్లీన్..!



గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది. పీచ్ పండు.. దీనినే స్టోన్ ఫ్రూట్, పర్షియన్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. పసుపు, తెలుపు రంగులో ఉండే ఈ పండుతో పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని జ్యూస్ రూపంలో నేరుగా కూడా తింటారు. పీచ్ పండులో విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పీచ్‌లో ఫైబర్ కంటెంట్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల అధిక తినాల్సిన కోరిక రాదు. అయితే ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.. అంతేకాదు డయేరియా, మలబద్దక సమస్యలను దరిచేరకుండా చేస్తుంది.. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి పిచ్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు నిపుణులు. పిచ్ పండులో కేలరీలు తక్కువగా ఉండటం కారణంగా బరువు నియంత్రణలో ఉంచుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పోషకాలు పుష్కలంగా ఉంది, ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండు కంటి ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పిచ్ పండులో విటమిన్ ఏ తో పాటు బీటా కెరోటీన్ కూడా పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన కంటి చూపును మెరుగుపరిచి ఇది క్యాటరాక్ట్ సమస్యలు రాకుండా నివారిస్తుంది. పీచ్ పండు క్యాన్సర్ కణాలు అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. ఈ పండు రక్తపోటును, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్




## డెలివరీ బాయ్ అత్యాచారం చేశాడని అబద్ధపు ఫిర్యాదు

- డెలివరీ ఏజెంట్‌గా నటిస్తూ వచ్చి అత్యాచారం చేశాడని పుణే టెక్కీ ఫిర్యాదు
- విచారణలో అబద్ధపు ఫిర్యాదు అని గుర్తించిన పోలీసులు
- ఆమెపై ఎలాంటి అఘాయిత్యం జరగలేదని విచారణలో వెల్లడి

పుణేలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఓ డెలివరీ బాయ్ తనపై అత్యాచారం చేశాడని ఓ మహిళా టెక్కీ అబద్ధపు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆమెపైనే కేసు నమోదు చేశారు. ఈ నెల 3న 22 ఏళ్ల వయస్సున్న ఆ టెక్కీ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, డెలివరీ ఏజెంట్‌గా వచ్చిన ఒక వ్యక్తి తన ఫ్లాట్‌లోకి చొరబడి తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. అంతేకాకుండా, ఆ తర్వాత తాను స్పృహ కోల్పోయేలా చేశాడని తెలిపింది. సదరు వ్యక్తి తన ఫొటోలు తీశాడని, ఈ విషయం బయటకు చెబితే సామాజిక మాధ్యమాలలో పోస్టు చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు వివరించింది. తన ఆరోపణలకు మద్దతుగా కొన్ని సాక్ష్యాలను కూడా సమర్పించింది. అయితే, పోలీసులు లోతుగా విచారణ జరిపిన తర్వాత ఆ మహిళా టెక్కీ అబద్ధపు ఫిర్యాదు చేసిందని తేలింది. డెలివరీ ఏజెంట్‌గా వచ్చిన వ్యక్తి ఆమె స్నేహితుడని గుర్తించారు. ఆమెపై ఎలాంటి అఘాయిత్యం జరగలేదని, కావాలనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసిందని విచారణలో వెల్లడైంది. దీంతో పోలీసులు ఆమె పైనే కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

## సురక్షితమైన దేశాల్లో మెరుగైన స్థానంలో పాకిస్థాన్..!

ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో మనకంటే (భారత్) దాయాది పాకిస్థాన్ మెరుగైన స్థానంలో నిలిచింది. నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రకారం.. ప్రపంచంలో సురక్షిత దేశాల జాబితాలో భారత్ 66వ (55.7 సేఫ్టీ స్కోర్) స్థానంలో ఉండగా, పాక్ 65వ (56.3 సేఫ్టీ స్కోర్) స్థానంలో నిలిచింది. నంబియో భద్రతా సూచిక 147 దేశాలతో తాజాగా జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య పైరినీస్ పర్వతాల్లో ఉన్న చిన్న యూరోపియన్ దేశమైన అండోరా (84.7 సేఫ్టీ స్కోర్) తొలిస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ (84.5 సేఫ్టీ స్కోర్), ఖతార్ (84.2 సేఫ్టీ స్కోర్), తైవాన్ (82.9 సేఫ్టీ స్కోర్) , ఒమన్ (81.7 సేఫ్టీ స్కోర్) దేశాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. ఈ ఐదు దేశాల్లో ప్రపంచంలోనే అత్యంత బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఇండెక్స్ డేటా పేర్కొంది. ఆయా దేశాల్లో భద్రతా పరిస్థితులు, నేరాల రేటు, ప్రజల జీవన ప్రమాణాలు పరిగణనలోనికి తీసుకొని ఈ ర్యాంకింగ్స్ ప్రకటించారు. ఈ ర్యాంకింగ్‌స్‌లో అమెరికా 89, బ్రిటన్ 87, చైనా 15, శ్రీలంక59, బంగ్లాదేశ్126 ర్యాంకులు పొందాయి. అమోన్ 147వ స్థానంలో నిలిచింది.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

- ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలని సూచన..!
- వారంలోగా ఈ విషయంలో స్పందన చెప్పాలని ఆదేశం

రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తమ నిర్ణయం చెప్పాలని కోర్టులు ఆదేశించవచ్చా? అన్న అంశంపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ మేరకు అభిప్రాయం తెలియజేయాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరిపింది. వారంలోగా ఈ విషయంలో స్పందన చెప్పాలని ఆదేశించింది. ఈ అంశం రాష్ట్రానికి మాత్రమే కాదని.. దేశానికి సంబంధించిన విషయాన్ని గమనించాలని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన పది బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆశ్రయించింది. ఈ విషయంలో విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పును వెలువరించింది. నిర్దిష్ట గడువులోగా బిల్లులపై నిర్ణయం చెప్పాలని.. మూడు నెలల్లోగా ఆమోదించడమే.. తిరస్కరించడమో చేయాలని సూచించింది. ఈ తీర్పు తర్వాత సైతం ఇలాగే చేస్తూ మళ్లీ తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం.. న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీం కోర్టుకు ఉందని జస్టిస్ జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, సుప్రీం కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి తీవ్రంగా స్పందించారు. అయితే, రాష్ట్రాలు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి ఎలా విధిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టును ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 (1) కింద 14 ప్రశ్నలను సంధిస్తూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలు సంధించారు. తాజాగా అంశంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను కోరింది.

## మిగ్-21 యుద్ధ విమానాలకు గుడ్‌బై..








భారత వైమానిక దళం కీలక నిర్ణయం తీసుకున్నది. మిగ్21 యుద్ధ విమానాలను ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి దశలవారీగా ఫ్లీట్ నుంచి తొలగించనున్నది. మిగ్21 జెట్‌లను ప్రస్తుతం 23 స్క్వాడ్రాన్ నిర్వహిస్తోంది. వారిని పాంథర్స్‌గా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఇవి రాజస్థాన్‌లోని నల్ ఎయిర్‌బేస్‌లో ఉన్నాయి. ఈ మిగ్21 విమానాల స్థానంలో ఎల్‌సీఏ మార్క్1ఏ విమానాలతో భర్తీ చేయనున్నట్లు ఎయిర్‌ఫోర్స్ అధికార వర్గాలు తెలిపాయి. మిగ్ 21 భారత్ తొలి సూపర్‌సోనిక్ యుద్ధ విమానం. దీన్ని 1963లో భారత వైమానిక దళంలో ప్రవేశపెట్టారు.
ఈ విమానం 1960 నుంచి 70 సంవత్సరాల్లో సాంకేతికంగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద మిగ్ 21 అనేక మోడల్స్ ఉన్నాయి. 1965 ఇండో పాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో మిగ్ 21 యుద్ధ విమానాలు కీలకపాత్ర పోషించాయి. బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఈ యుద్ధ విమానాన్నే నడిపిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ మిగ్ 21 సేవలు అందించాయని అధికార వర్గాలు తెలిపాయి. మిగ్21ని రష్యా నుంచి భారత్ తీసుకువచ్చింది. ప్రభుత్వం 874 మిగ్21లను కొనుగోలు చేసింది. ప్రపంచంలోని దాదాపు అరవై దేశాలు తమ ఫ్లీట్‌లో మిగ్ 21 యుద్ధ విమానాలను చేర్చుకున్నాయి. అయితే, ఇటీవల కాలంలో మిగ్21 విమానాలు కూలిపోయిన విషయం తెలిసిందే. దాంతో క్రమంలో ఈ విమానాలను వెనక్కి తీసుకోవాలనే చర్చ మొదలైంది. భారత వైమానిక దళంలో మిగ్21 చాలా సుదీర్ఘకాలం పాటు సేవలందించిందని, 1965 నుంచి ప్రతి సైనిక ఆపరేషన్‌లో పాల్గొందని ఎయిర్‌ఫోర్స్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్‌లో చండీగఢ్‌లో జరిగే కార్యక్రమంలో వైమానిక దళం బైసన్ మిగ్ 21 విమానాలకు వీడ్కోలు పలుకనున్నది. ఈ కార్యక్రమానికి సీనియర్ వైమానిక దళ అధికారులు హాజరవుతారని సంబంధిత వర్గాలు వివరించాయి.

## హాకీ క్రీడాకారిణిపై అత్యాచారం... నలుగురు కోచ్‌ల అరెస్ట్



- ఒడిశాలో ఘటన
- సాయ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న హాకీ క్రీడాకారిణి
- లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన కోచ్ లు

ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో 15 ఏళ్ల టీనేజ్ హాకీ క్రీడాకారిణిపై కోచ్ లే సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన నివ్వెరపరుస్తోంది. ఈ కేసులో నలుగురు హాకీ కోచ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణం రూర్కెలాలోని సాయ్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) సెంటర్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు గత రెండేళ్లుగా ఈ కేంద్రంలో శిక్షణ పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 3వ తేదీ సాయంత్రం స్థానిక స్టేడియంలో కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత నలుగురు కోచ్ లు, ఆ క్రీడాకారిణిని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ వారు తనపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. జూలై 21 రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. భువనేశ్వర్ డీసీపీ ప్రతీక్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుని నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వివిధ సెక్షన్లతో పాటు సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపిందిఫిర్యాదు

అందిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుని నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వివిధ సెక్షన్లతో పాటు సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది


## మా విమానాల ఇంధన సరఫరా వ్యవస్థలో ఎలాంటి సమస్యలూ లేవు

దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తమ విమానాల ఇంధన సరఫరా వ్యవస్థ సవ్యంగానే ఉందని వెల్లడిరచింది. ముందు జాగ్రత్త చర్యగా బోయింగ్ 787, 737 విమానాలన్నింటిలోనూ ఇంధన సరఫరా వ్యవస్థల లాకింగ్ మెకానిజంను తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలు విజయవంతంగా పూర్తైనట్లు మంగళవారం ప్రకటించింది. ఈ తనిఖీల్లో ఎలాంటి సమస్యలూ బయటపడలేదని స్పష్టం చేసింది. ‘తనిఖీల సమయంలో లాకింగ్ మెకానిజంలో ఎలాంటి సమస్యలూ కనుగొనలేదు. డీజీసీఏ ఆదేశానికి ముందే జులై 12న ఎయిర్ ఇండియా విమానాల్లో స్వచ్ఛంద తనిఖీలను చేపట్టాం. ఇదే విషయాన్ని నియంత్రణ సంస్థకు కూడా తెలియజేశాం. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ఎయిర్ ఇండియా కట్టుబడి ఉంది’ అని సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు. జూన్ 12న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన విషయం తెలిసిందే. లేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంధన స్విచ్‌ఛ్‌లు ఆగిపోయినట్లు ప్రాథమిక నివేదికలో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్చుల‌పై తనిఖీ చేపట్టాలని అన్ని విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఆదేశించిన విషయం తెలిసిందే.




## జీమెయిల్ లో కొత్త ఫీచర్ వస్తోంది!

- మేనేజ్ సబ్‌స్క్రిప్షన్స్’ పేరిట కొత్త ఫీచర్
- అవాంఛనీయ మెయిల్స్ కు ఒక్క క్లిక్ తో చెక్
- త్వరలోనే అందుబాటులోకి!




గూగుల్ తన జీమెయిల్ లో కొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది, దీని పేరు ‘మేనేజ్ సబ్‌స్క్రిప్షన్స్’. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు తమ ఇన్‌బాక్స్‌లో అవసరం లేని సబ్‌స్క్రిప్షన్ మెయిల్‌స్‌ను ఒక్క క్లిక్‌తో అన్‌సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చు. ‘మేనేజ్ సబ్‌స్క్రిప్షన్స్’ డాష్‌బోర్డ్ ద్వారా వినియోగదారులు తాము సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని మెయిలింగ్ లిస్ట్‌లను ఒకే చోట చూడవచ్చు. ఈ డాష్‌బోర్డ్‌లో మీకు అవసరం లేని మెయిల్‌స్‌ను గుర్తించి, వాటి పక్కన ఉన్న ‘అన్‌సబ్‌స్క్రైబ్’ బటన్‌ను నొక్కితే సరిపోతుంది. జీమెయిల్ ఆ సెండర్‌కు అన్‌సబ్‌స్క్రయిబ్ రిక్వెస్ట్ పంపి, భవిష్యత్తులో ఆ మెయిల్స్ రాకుండా చూస్తుంది. ఈ ఫీచర్‌ను యాక్సెస్ చేయడానికి, జీమెయిల్ లో ఎడమవైపు ఉన్న నావిగేషన్ బార్‌లో ‘మేనేజ్ సబ్‌స్క్రిప్షన్స్’ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

**ఈ ఫీచర్ ప్రయోజనాలు**

రోజువారీ ఆఫర్లు, ప్రకటనలు, మరియు అవసరం లేని న్యూస్‌లెటర్స్ వంటి మెయిల్స్ గణనీయంగా తగ్గుతాయి. ముఖ్యమైన మెయిల్‌స్‌పై దృష్టి పెట్టడం సులభం అవుతుంది, ఎందుకంటే అనవసరమైన మెయిల్స్ ఇన్‌బాక్స్‌లో కనిపించవు. ఒక్కో మెయిల్‌లోని చిన్న అన్‌సబ్‌స్క్రయిబ్ లింక్‌ల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, ఒకే చోట నుండి అన్ని సబ్‌స్క్రిప్షన్‌స్‌ను నిర్వహించవచ్చు. ఈ కొత్త ఫీచర్ ఇప్పటికే వెబ్, ఆండ్రాయిడ్, మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో కొన్ని దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. గూగుల్ ప్రకారం, ఈ ఫీచర్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి రావడానికి 15 రోజుల వరకు పట్టవచ్చు. ఇది గూగుల్ వర్క్‌స్పేస్ కస్టమర్స్, వర్క్‌స్పేస్ ఇండివిజువల్ సబ్‌స్కైబర్స్, మరియు వ్యక్తిగత గూగుల్ ఖాతాదారులందరికీ అందుబాటులో ఉంటుంది.ఒకే చోట నుండి అన్ని సబ్‌స్క్రిప్షన్‌స్‌ను నిర్వహించవచ్చు. ఈ కొత్త ఫీచర్ ఇప్పటికే వెబ్, ఆండ్రాయిడ్, మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో కొన్ని దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. గూగుల్ ప్రకారం, ఈ ఫీచర్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి రావడానికి 15 రోజుల వరకు పట్టవచ్చు. ఇది గూగుల్ వర్క్‌స్పేస్ కస్టమర్స్, వర్క్‌స్పేస్ ఇండివిజువల్ సబ్‌స్కైబర్స్, మరియు వ్యక్తిగత గూగుల్ ఖాతాదారులందరికీ అందుబాటులో ఉంటుంది.

## ‘స్కూళ్లలో హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

న్యూఢల్లీ: పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు సీబీఎస్సీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సీబీఎస్సీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో హై రిజల్యూషన్‌తో కూడిన సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, లాబీలు, కారిడార్లు, మెట్లు, అన్ని తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీ, క్యాంటీన్ ప్రాంతం, స్టోర్ రూమ్, ఆట స్థలాల్లో హై-రిజల్యూషన్ కెమేరాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో సీబీఎస్సీ పేర్కొంది. ఈ మేరకు గత నిబంధనలను సవరిస్తూ సీబీఎస్ఈ కార్యదర్శి హిమాన్షు గుప్తా లేఖ రాశారు. టాయిలెట్లు, వాష్‌రూమ్‌లు మినహా దాదాపు అన్ని చోట్లా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సీసీటీవీ రికార్డింగ్‌లు కనీసం 15 రోజుల డేటా భద్రపరిచి ఉంచాలని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు అఫిలియేషన్ బై-లాస్‌లో చాప్టర్-4లో సవరణలు బోర్డు తీసుకొచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సీసీటీవీ కెమెరాలు హై రిజల్యూషన్‌తో ఆడియో విజువల్ సౌకర్యంతో ఉండాలని సీబీఎస్సీ బోర్డు స్పష్టం చేసింది. రియల్ టైమ్ ఆడియో-విజువల్ రికార్డింగ్‌తో కనీసం 15 రోజుల ఫుటేజీ బ్యాకప్ యాక్సెస్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది. తాజా నిర్ణయం 2021 సెప్టెంబర్‌లో వచ్చిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ‘పాఠశాలల్లో పిల్లల భద్రత, భద్రతపై మాన్యువల్’తో సమానంగా ఉంటుందని బోర్డు తెలిపింది. ఇది విద్యార్థుల భావోద్వేగ, శారీరక భద్రత, బెదిరింపుల నుంచి రక్షణ, వారి సమగ్ర అభివృద్ధికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ఇటువంటి సంభావ్యతలన్నింటినీ నివారించవచ్చని %జదీూజు% కార్యదర్శి హిమాన్షు గుప్తా తన ప్రకటనలో పేర్కొన్నారు.





# భారత దిగ్గజానికి అరుదైన గౌరవం..!

భారత్, ఇంగ్లండ్ నాలుగో టెస్టు వేళ టీమిండియా దిగ్గజం ఫరూఖ్ ఇంజనీర్‌కు అరుదైన గౌరవం లభించనుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో ఒక స్టాండ్‌కు ఫరూక్ పేరు పెట్టాలని ల్యాంక్‌షైర్ కౌంటీ క్లబ్ నిర్ణయించింది. తమజట్టుకు పదేళ్లు ఆడిన ఆయన సేవలకు గుర్తుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సోమవారం సదరు క్లబ్ తెలిపింది. వెస్టిండీస్ లెజెండ్ క్లైవ్ లాయిడ్ పేరును కూడా ఒక స్టాండ్‌కు పెడుతామని తెలిపింది ల్యాంక్‌షైర్. 'ఫరూఖ్, లాయిడ్ మా క్లబ్ క్రికెట్ పురోగతికి విశేషంగా కృషి చేశారు. అందుకే ఈ దిగ్గజ ఆటగాళ్ల పేర్లతో స్టాండ్స్ ఏర్పాటు చేయాలనుకున్నాం. ఈ ఇద్దరూ ఈ గౌరవానికి అన్ని విధాలా అర్హులు' అని ల్యాంక్‌షైర్ క్లబ్ ఒక ప్రకటనలో వెల్లడిరచింది. లాయిడ్ ఏకంగా రెండు దశాబ్దాలు ఈ క్లబ్ జట్టు తరపున ఆడాడు. సో.. ఈ ఇద్దరు మాజీల పేర్లతో స్టాండ్స్‌ను ఏర్పాటు చేసి సమున్నతంగా గౌరవించింది. ఫరూఖ్ 1968 నుంచి 1976 వరకూ 175 మ్యాచులు ఆడాడు. వికెట్ కీపర్ అయిన అతడు ల్యాంక్‌షైర్ తరపున 42 క్యాచ్‌లు పట్టడమే కాకుండా 35 స్టంపింగ్స్ చేశాడు. అంతేకాదు ఆ జట్టు నాలుగు పర్యాయాలు జిల్లెట్ కప్ ఛాంపియన్‌గా నిలవడంలో ఫరూఖ్ కీలక పాత్ర పోషించాడు. విండీస్‌కు రెండు వన్డే వరల్డ్ కప్‌లు అందించిన లాయిడ్ కూడా ఈ క్లబ్ క్రికెట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు.

జడేజా అద్భుతంగా పోరాడినా : అండర్సన్ %% టెండూల్కర్ ట్రోఫీలో కీలకమైన నాలుగో టెస్టుకు ఒక్క రోజే ఉంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డు వేదికగా జూలై 23 నుంచి మ్యాచ్ షురూ కానుంది. తొలి టెస్టులో కంగుతిన్న టీమిండియా.. బర్మింగ్‌హమ్‌లో సూపర్ విక్టరీతో ఇంగ్లండ్‌కు షాకిచింది. సిరీస్ సమం చేసిన ఉత్సాహంతో లార్డ్‌స్‌కు వెళ్లిన గిల్ సేన అనూహ్యంగా ఓడిపోయింది. తొలి మూడు రోజులు ఆధిపత్యం చెలాయించి రెండో ఇన్నింగ్స్‌లో తడబడిరది. బుమ్రా ఐదు వికెట్లతో రాణించినా.. జడేజా అద్భుతంగా పోరాడినా 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక మ్యాచ్‌ను అప్పగించింది. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టు 21తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# మేం ఆ రెండు పాయింట్లకు అర్హులం : పాక్ జట్టు ఓనర్



లెజెండ్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌తో ఆడటానికి భారత్ నిరాకరించిన తర్వాత టోర్నీలో గందరగోళం నెలకొన్నది. ఈ మ్యాచ్ రద్దు కావడంతో టోర్నీని ముందుకు తీసుకెళ్లడంలో నిర్వాహకులు ఇబ్బందిపడుతున్నారు. అయితే, చాంపియన్‌షిప్ టోర్నీలో తొలి మ్యాచ్ ఆదివారం పాకిస్తాన్‌తో జరగాల్సి ఉండగా.. శిఖర్ ధావన్, ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్, కెప్టెన్ యువరాజ్ సింగ్ వంటి ప్లేయర్ పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ దేశంతో మ్యాచ్‌ను ఆడేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో టోర్నీ నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేశారు. అయితే, రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తే మరోసారి ఇరుదేశాల మధ్య మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో టోర్నీ నిర్వాహకులు మరోసారి పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. భారతదేశం మ్యాచ్ ఆడకూడదని ఇప్పటికే నిర్వాహకులకు సమాచారం ఇచ్చింది. మ్యాచ్ రద్దయిన నేపథ్యంలో పాయింట్ల కేటాయింపుపై సమస్య తలెత్తుతున్నది. భారత్‌పాకిస్తాన్ కూడా ఫైనల్‌లో తలపడేందుకు అవకాశం ఉంది. అయితే, ఇదంతా పాయింట్ల పట్టికపైనే ఆధారపడి ఉండనున్నది. సెమీ ఫైనల్స్ తర్వాతే ఈ విషయంలో స్పష్టత వస్తుంది. అయితే, పాక్ జట్టు టీమ్ యజమాని కమిల్ ఖాన్ టోర్నీ భవిష్యత్‌పై మాట్లాడుతూ.. చాంపియన్‌షిప్ షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని, ఇకపై ఎలాంటి మార్పులు ఉండవని పేర్కొన్నాడు. నాకౌట్‌లలో రెండు జట్లు మళ్లీ తలపడాల్సి వస్తే డబ్ల్యూసీఎల్ చర్యలు తీసుకుంటుందని.. మిగిలిన అన్ని మ్యాచులు జరుగుతున్నాయని.. షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని చెప్పాడు. సెమీఫైనల్స్, ఫైనల్స్ విషయానికొస్తే, తాము సెమీఫైనల్‌కు చేరుకుంటు నాలుగు పాయింట్లు ఉంటాయని చెప్పాడు. భారత జట్టు మ్యాచ్ నుంచి వైదొలిగినందున పాక్ జట్టుకు రెండు పాయింట్లు ఇస్తారని.. నిబంధనల ప్రకారం తాము ఈ రెండు పాయింట్లకు అర్హులమని చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉండగా.. ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ సైతం ఈ మ్యాచ్‌పై స్పందించాడు. ఈ విషయంలో తన అభిప్రాయం చెప్పమని కోరగా.. ఇదో కఠినమైన ప్రశ్న అని తెలిపాడు. ఇరుదేశాలను తాను ప్రేమిస్తున్నానని.. ఇద్దరు తమను తాము అభినందించే స్థితికి చేరుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపాడు. టోర్నీ కోసమే ఇక్కడికి వచ్చామని.. ఆస్ట్రేలియా, భారతదేశం, దక్షిణాఫ్రికా అందరిని కలుపుకొని ఉన్నామని వ్యాఖ్యానించాడు.



# భారత్‌పై మరోసారి విషంకక్కిన షాహిద్ అఫ్రిది..

వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరించింది. దాంతో టోర్నీ నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ క్రమంలో పాకిస్తాన్ జట్టు కెప్టెన్, మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది భారత్‌పై మరోసారి విషం కక్కే ప్రయత్నం చేశాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో ఆ దేశానికి వణుకు పుట్టించింది. ఆ తర్వాత దాయాది దేశంతో భారత్‌లోని సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ దాడులకు తెగబడ్డ విషయం తెలిసిందే.

భారత్ దాడులకు ధీటుగా బదులిచ్చింది. పాక్ పిరికిపంద చర్యకు నిరసనగా లెజెండ్స్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత జట్టు నిరాకరించింది. కెప్టెన్ యువరాజ్ సింగ్, సురేష్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, శిఖర్ ధావన్ సహా పలువురు ఆటగాళ్లు పాక్‌తో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేయగా.. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ను నిర్వాహకులు రద్దు చేశారు. ఈ క్రమంలో డబ్ల్యూసీఎల్‌లో పాక్ కెప్టెన్ అఫ్రిది భారత్‌పై విషం కక్కుతూ అడ్డగోలు వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ రద్దయిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ క్రికెట్‌ను రాజకీయాలకు దూరంగా ఉండాలని చెప్పినా అన్ని రాజకీయ ప్రకటనలు చేయడం గమనార్హం. తాము క్రికెట్ ఆడేందుకు వచ్చామని.. క్రికెట్‌ను రాజకీయాలలకు దూరం పెట్టాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని చెప్పుకొచ్చాడు. ఒక ఆట మంచి రాయబారిగా ఉండాలని.. తన దేశానికి ఇబ్బంది కలిగించడానికి కారణం కాదని పేర్కొన్నారు. భారత్‌కు ఆడడం ఇష్టం లేకపోతే ఇక్కడకు రావొద్దని.. ఇక్కడికి రాకముందు తిరస్కరించాల్సిందని చెప్పాడు. ఇక్కడికి వచ్చాక, ప్రాక్టీస్ సెషన్‌లు నిర్వహించాక అకస్మాత్తుగా ఒకే రోజులో అన్నింటిని మార్చారు అంటూ ఆరోపించారు. అయితే, వాస్తవానికి పాక్‌తో ఆడకూడదని మే 11న భారత్ నిర్వాహకులకు స్పష్టం చేసింది. ఈ విషయంలో ధావన్ టోర్నీ నిర్వాహకులకు సైతం సమాచారం ఇచ్చాడు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాక్‌తో ఆడకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. క్రీడలు ప్రజలను దగ్గర చేస్తాయని, కానీ రాజకీయాలు ప్రతిదాంట్లో జోక్యం చేసుకుంటే ఎలా ముందుకెళ్తాం అని అఫ్రిది ప్రశ్నించాడు. కలిసి కూర్చొని సమస్యలపై చర్చించకపోతే ఏం మెరుగుపడదని.. కమ్యూనికేషన్ లేకపోవడం వల్ల పరిస్థితులు మరింత దిగజారిపోతాయని చెప్పుకొచ్చాడు. 'నా కారణంగా మ్యాచ్ ఆగిపోతుందని నాకు తెలిసి ఉంటే, నేను మైదానానికి కూడా వెళ్లను. కానీ, క్రికెట్ కొనసాగాలి. తనకు ఆట పెద్ద విషయమని.. అందులోకి రాజకీయాలు తీసుకురావడం.. భారత క్రికెటర్లు పాక్‌తో చెప్పడం కంటే బయట కూర్చోవాలంటూ నోరుపారేసుకున్నాడు.

## ఆసియా కప్‌పై నీలినీడలు..
## 800 కోట్ల ఆదాయం కోల్పోనున్న పీసీబీ..!

ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. టోర్నీ నిర్వహణపై అనిశ్చితి నెలకొన్న వేళ.. భారీ ఆదాయం సమకూర్చుకోవాలనుకున్న క్రికెట్ బోర్డుకి షాక్ తగిలినట్టే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు ఇప్పట్లో జరిగేలా లేవు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తోంది. పాక్‌తో ఆడే ప్రసక్తే లేదని టీమిండియా మాజీ ఆటగాళ్లు తేల్చి చెప్పడంతో.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ లో ఆదివారం ఇరుజట్లు తలపడాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులోనూ ఇరు దేశాల మధ్య క్రికెట్‌కు ఆస్కారమే లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. టోర్నీ నిర్వహణపై అనిశ్చితి నెలకొన్న వేళ.. భారీ ఆదాయం సమకూర్చుకోవాలనుకున్న క్రికెట్ బోర్డుకి షాక్ తగిలినట్టే. ఈ ఏడాది పురుషుల ఆసియా కప్ నిర్వహణతో 8.8 బిలియన్లు అంటే రూ. 800 కోట్లు ఆర్జించాలని పీసీబీ అనుకుంది. ఐసీసీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ సంయుక్తంగా నుంచి ఈ ఈవెంట్ ద్వారా వచ్చే ఈ సొమ్ముతో ఆర్థికంగా బలపడాలని పాక్ బోర్డు ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ, బీసీసీఐ ఇచ్చిన షాక్‌తో ఎక్కడ టోర్నీ తటస్థ వేదికకు తరలిపోతుందేమోనని పీసీబీ ఆందోళన చెందుతోంది. 'ఆసియా కప్ నిర్వహణతో వచ్చే ఆదాయంతో మా దేశంలో క్రికెట్ విస్తరణకు ఎంతో పనికొస్తుందని అనుకున్నాం. ఐసీసీ, ఏసీసీల సహకారంతో జరిగే ఈ టోర్నీ ద్వారా 800 కోట్లు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. కానీ, టోర్నీ షెడ్యూల్‌తో పాటు వేదికలు ఇంకా ఖరారు కాలేదు' అని పీసీబీ అధికారి ఒకరు వాపోయారు. శ్రీలంక, అఫ్గనిస్థాన్‌లో ఆసియా కప్ ఆడేందుకు అభ్యంతరం లేదని బీసీసీఐ అంటోంది. ఈ నేపథ్యంలో ఈ టోర్నీ షెడ్యూల్‌పై చర్చించడానికి జూలై 24న ఆసియా క్రికెట్ మండలి సమావేశం కానుంది. ఈ మీటింగ్‌లో వేదికలపై స్పష్టత వస్తుందని సమాచారం. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది.

హైబ్రిడ్ వేదికలపై.. : ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌తో భారత్ కొన్నేళ్లుగా అంటీముట్టనట్టే ఉంటోంది. చిరకాల ప్రత్యర్థి ఆతిథ్యమిచ్చే ఐసీసీ టోర్నీల్లో ఆడబోమని బీసీసీఐ తెగేసి చెప్పడంతో హైబ్రిడ్ వేదికలపై టీమిండియా మ్యాచ్‌లను నిర్వహిస్తోంది ఐసీసీ. అయితే.. పహల్గాం దాడి తర్వాత దాయాదితో క్రికెట్ అనే ముచ్చటే లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. అంతేకాదు వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీల్లో రెండు జట్లను ఒకే గ్రూప్‌లో చేర్చవద్దని ఐసీసీకి రాజీవ్ శుక్లా లేఖ కూడా రాశాడు. సో.. అప్పటి నుంచి ఆసియా కప్ నిర్వహణపై అనిశ్చితి మొదలైంది. పాక్ గడ్డపై ఈ ఏడాది జరగాల్సిన ఈ టోర్నీకి భారత జట్టును పంపబోయని బోర్డు ఇప్పటికే చెప్పింది. దాంతో, నిరుడు ఆసియా కప్ మాదిరిగానే ఈసారి కూడా హైబ్రిడ్ తరహాలోనే ఈవెంట్‌ను నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిరది.






# నాలుగో టెస్టు తుది జట్టులో బుమ్రా..?

అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో కీలకమైన నాలుగో టెస్టుకు ఒక్క రోజే ఉంది. సిరీస్‌లో వెనకబడిన భారత జట్టుకు చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్ ఇది. సిరీస్‌ను సమం చేయాలంటే గెలవక తప్పని టెస్టులో జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఆకాశ్ దీప్ గాయంతో అందుబాటులో లేడు. ఇక ఏస్ పేసర్ బుమ్రా కూడా ఆడకుంటే పరిస్థితి ఏంటీ? అనే ప్రశ్నలు తలెత్తిన వేళ మహ్మద్ సిరాజ్ ఊహాగానాలకు తెరదించాడు. ఓల్డ్ ట్రఫోర్డు టెస్టు తుది జట్టులో బుమ్రా ఉండడం ఖాయమని చెప్పాడీ స్పీడ్‌స్టర్. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో నెట్స్‌లో చెమటోడ్చుతోంది. కీలకమైన ఈ టెస్టులో బుమ్రా ఆడడంపై కోచ్ గంభీర్ గానీ, కెప్టెన్ గిల్ గానీ నోరు మెదపడం లేదు. మ్యాచ్ విన్నర్ అయిన బుమ్రా ఈ మ్యాచ్ ఆడకుంటే ఇంగ్లండ్ లబ్ధి పొందడం ఖాయం అనిపించింది. కానీ, జట్టుకు అవసరమైనప్పుడు నేనున్నానంటూ మైదానంలోకి దిగే యార్కర్ కింగ్ ఓల్డ్ ట్రఫోర్డ్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడట. ఈ విషయాన్ని సిరాజ్ వెల్లడిరచాడు. 'సీనియర్ పేసర్ అయిన బుమ్రా కచ్చితంగా నాలుగో టెస్టు ఆడుతాడు. అందులో సందేహమే లేదు' అని చెప్పాడీ పేస్ గన్. అయితే.. వరసగా అవకాశాలు ఇచ్చినా విఫలం అవుతున్న కరుణ్ నాయర్‌పై వేటు పడనుందని టాక్. అతడి బదులు సాయి సుదర్శన్ ఆడే అవకాశముంది. ఎడమ మోకాలి గాయంతో సిరీస్‌కు దూరమైన నితీశ్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి రావచ్చు.

భారత స్క్వాడ్ (నాలుగో టెస్టు కోసం) : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, అన్షుల్ కంభోజ్. బర్మింగ్‌హమ్‌లో సూపర్ విక్టరీతో లార్డ్‌స్‌కు వెళ్లిన భారత జట్టు అనూహ్యంగా ఓడిపోయింది. బుమ్రా ఐదు వికెట్లతో రాణించినా.. జడేజా అద్భుతంగా పోరాడినా 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక మ్యాచ్‌ను అప్పగించింది. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టు 21తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.



# ఓల్డ్ ట్రఫోర్‌డ్‌లో అన్నీ పరాజయాలే.. గిల్ సేన చరిత్ర తిరగరాసేనా..?

అండర్సన్ %% టెండూల్కర్ ట్రోఫీలో వెనకంజ వేసిన టీమిండియా ఓల్ట్ ట్రఫోర్డ్ లో విజయం సాధిస్తేనే సిరీస్ సమం చేస్తుంది. అయితే.. ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టుకు అక్కడి పరిస్థితులే కాదు గత రికార్డులు కూడా సవాళ్లు విసరుతున్నాయి. అవును.. ఈ మైదానంలో గత తొమ్మిది మ్యాచుల్లో ఒక్కదాంట్లోనూ ఇండియా గెలుపొందలేదు. నాలుగు టెస్టుల్లో ఆతిథ్య జట్టు జయకేతనం ఎగురవేయగా.. భారత్ నాలుగింటిని డ్రా చేసుకుంది. ఈ నేపథ్యంలో లార్డ్స్ ఓటమి నుంచి తేరుకొని శుభ్‌మన్ గిల్ సేన పంజా విసిరితే తప్ప సిరీస్‌ను కాపాడుకోవడం కష్టం. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో 2007లో ఇంగ్లండ్ గడ్డపై చివరిసారిగా భారత జట్టు టెస్టు సిరీస్ గెలిచింది. ఆ తర్వాత ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. ఇలా ఎందరో కెప్టెన్లు మారినా పరాజయమే పలకరించింది. కానీ, గత రికార్డులను చెరిపేస్తూ..బర్మింగ్‌హామ్‌లో చరిత్రాత్మక విజయంతో రికార్డులు నెలకొల్పిన గిల్ బృందం చేజేతులా లార్డ్‌స్‌లో ఓడిపోయింది. ప్రస్తుతం టెస్టు సిరీస్‌లో 21తో వెనబడిన టీమిండియాకు ఓల్డ్ ట్రఫోర్డ్ మ్యాచ్ చావోరేవో లాంటిది. అయితే.. గత రికార్డులు మాత్రం అనుకూలంగా లేవు. ఎందుకంటే.. భారత్ ఒక టెస్టు సిరీస్‌లో 21తో వెనుకంజలో ఉన్న ప్రతిసారి ప్రత్యర్థికి తలొగ్గింది. గెలవడం కాదు కదా కనీసం డ్రా కూడా చేసుకోలేకపోయింది. అందుకే.. ఈసారి కూడా ట్రోఫీ పోయినట్టేనా అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. కానీ, గిల్ నేతృత్వంలోని భారత జట్టు మాత్రం ఎలాగైనా బెన్ స్టోక్స్ జట్టుకు షాక్ ఇవ్వాలనే పట్టుదలతో ఉంది. గతంలో ఇంగ్లండ్(1998), ఆస్ట్రేలియా(199293, 193637) మాత్రమే 21తో వెనకబడినా పుంజుకొని విజేతగా అవతరించాయి. భారత్, ఇంగ్లండ్ మధ్య మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్‌డ్‌లో జూలై 23న నాలుగో టెస్టు జరుగనుంది. ఈ మ్యాచ్‌కు పేసర్ ఆకాశ్ దీప్, ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి అందుబాటులో లేరు. దాంతో జట్టు కూర్పు కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్‌కు తలనొప్పిగా మారింది.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఏంటి సుధా.. ఇంకా సూర్యకు పెళ్లి కాలేదా

సోషల్ మీడియా వచ్చాక సెలబ్రిటీల కుటుంబాల గురించి అందరికీ తెరిచిన పుస్తకంలా మారిపోయింది. ఆ హీరో భార్య ఈమె.. ఈ హీరోయిన్ భర్త అతను అంటూ ఎక్కడో ఒకచోట కనిపిస్తూనే ఉంటాయి. కానీ, కొంతమంది మాత్రం వారి ఫ్యామిలీ విషయాలను పర్సనల్ గా ఉంచుకుంటారు. అందులో కోలీవుడ్ డైరెక్టర్ కమ్ నటుడు ఎస్ జె సూర్య ఒకరు. ఖుషి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను పవన్ కు అందించిన డైరెక్టర్ పులి సినిమాతో భారీ పరాజయాన్ని అందించాడు. ఇక ఇదంతా పక్కన పెడితే నటుడిగా సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాడు. ఇక తెలుగులో సూర్య నటనకు ఫిదా కానివారుండరు. ముఖ్యంగా సరిపోదా శనివారం సినిమాలో సుధా..సుధా అంటూ నవ్విస్తూనే భయపెట్టిన విధానం కట్టిపడేస్తుంది. సూర్య సినిమాల విషయం పక్కన పెడితే.. ఆయన పెళ్లి గురించి వచ్చిన ఒక వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అదేంటంటే.. ఇంకా ఎస్ జె సూర్యకు పెళ్లి అవ్వలేదట. 57 ఏళ్ల వయస్సులో ఉన్న సూర్య ఇంకా పెళ్లి చేసుకొనే ఆలోచన కూడా లేదని చెప్పుకురావడం విశేషం. ఏంటి.. నిజంగా ఇప్పటివరకు సూర్య పెళ్లి చేసుకోలేదా.. ఆయనకు పెళ్లి అయ్యి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నామనుకున్నామే అని అభిమానులు షాక్ అవుతున్నారు. అయితే సూర్య పెళ్లి చేసుకోకపోవడానికి కారణం కూడా ఉందట. పెద్ద హీరో అవ్వాలని కలలు కంటూ సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు. నటుడిగా కంటే ముందు డైరెక్టర్ గా మారాడు. సినిమాలకు దర్శకత్వం వహిస్తూనే నెమ్మదిగా యాక్టింగ్ వైపుకు వచ్చేశాడు. ఇంత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నా.. సినిమాల విషయంలో లక్ష్యాన్ని ఇంకా చేరుకోలేదని, ఇప్పటికీ తన లక్ష్యం కోసమే పరిగెడుతున్నట్లు చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయం తెలియడంతో సూర్య బ్రో.. ఇక పెళ్లి వద్దులే.. ఇలాగే ఉండు అంటూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు.

# టాలీవుడ్‌లో గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తున్న హీరోయిన్లు



అతిథులు అంటే ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంటారు.. అంతేకానీ ఇక్కడే అయితే ఉండిపోరు కదా..! తెలుగు ఇండస్ట్రీలో కొందరు హీరోయిన్ల విషయంలో ఇదే జరుగుతుందిప్పుడు. కోట్లలో పారితోషికం ఇచ్చినా.. కావాల్సినంత క్రేజ్ వచ్చినా.. వాళ్లు మాత్రం మేం అతిథులమే అంటున్నారు. మరి టాలీవుడ్‌లో ఎవరా గెస్ట్ బ్యూటీస్..? ఒక్కోసారి కొందరు హీరోయిన్లు చాలా తక్కువ టైమ్‌లోనే పాపులర్ అవుతుంటారు. రావాల్సిన దానికంటే ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటారు. అందులో మృణాళ్ ఠాకూర్ ఒకరు. సీతా రామంతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ భామ.. హాయ్ నాన్నతో స్టార్ అయ్యారు. కానీ ఫ్యామిలీ స్టార్‌తో రేసులో వెనకబడ్డారు. ఈ మధ్యే అడివి శేష్ డెకాయిట్ సినిమా ఓకే చేసారు. బాలీవుడ్‌లో మృణాళ్‌కు అవకాశాలు బాగానే వస్తున్నాయిప్పుడు. ఈమె నటిస్తున్న సన్నాఫ్ సర్దార్ 2 జూలై 25న విడుదల కానుంది. ఈ సినిమాతో పాటు మరో మూడు హిందీ సినిమాలు ఈమె చేతిలో ఉన్నాయిప్పుడు. అందుకే తెలుగు ఇండస్ట్రీ వైపు చూడటమే మానేసారు మృణాళ్. కియారా అద్వానీ సైతం అంతే..! అప్పుడెప్పుడో ఏడేళ్ళ కింద భరత్ అనే నేనుతో పరిచయమై.. వినయ విధేయ రామలో చరణ్‌తో జోడీ కట్టారు ఈ బ్యూటీ. మళ్లీ ఆరేళ్ళ తర్వాత అదే చరణ్‌తో గేమ్ ఛేంజర్ చేసారు. మధ్యలో ఎన్ని ఆఫర్స్ వచ్చినా నో చెప్పారు కియారా. ఇకపై చేస్తారో లేదో క్లారిటీ లేదు.. వార్ 2లో నటిస్తున్నా అది కూడా హిందీ సినిమానే. దిశా పటానీ కూడా పదేళ్ళ కింద రెండు తెలుగు సినిమాలు చేసారు. మళ్లీ మొన్న కల్కిలో కాసేపు కనిపించారు. కంగువాతో కాసేపు సూర్యతో మెరిసారు. సాహో తర్వాత తెలుగులో కనిపించడమే మానేసారు శ్రద్ధా కపూర్. వీళ్ళకి ఆఫర్స్ రాక కాదు.. వచ్చినా కూడా నో చెప్తున్నారు కాబట్టే టాలీవుడ్‌లో గెస్ట్ హీరోయిన్లు అయ్యారు.

# అటకెక్కిన మూవీ..



సినిమాల కోసం హీరోలే కాదు హీరోయిన్స్ కూడా ప్రాణం పెట్టి నటిస్తారు. కొంతమంది పాత్ర డిమాండ్ చేస్తే ఎలాంటి పాత్ర చేయడానికైనా సరే హీరోయిన్స్ సిద్ధంగా ఉన్నారు. కొంతమంది ఛాలెంజింగ్ రోల్స్ లో అదరగొట్టారు కూడా.. మరికొంతమంది బోల్డ్ సీన్స్ లోనూ రెచ్చిపోయి నటించారు.

ఒక సినిమా హిట్ అయ్యిందంటే ఆ సినిమాకు సీక్వెల్ రావడం అనేది చాలా కామన్.. ప్రస్తుతం ఇండస్ట్రీలో సినిమాలన్నీ రెండు పార్ట్స్ గా తెరకెక్కుతున్నాయి. బాహుబలి, కేజీఎఫ్ సినిమాలు రెండు భాగాలూ తెరకెక్కి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు సలార్, దేవర సినిమాలను కూడా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అలాగే ఇప్పటికే ఇండస్ట్రీలో చాలా సినిమాలకు సీక్వెల్స్ కూడా వ వచ్చాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు ఓ సూపర్ హిట్ మూవీకి సీకేవల్ తెరకెక్కనుంది. మొదటి భాగంగా ఘన విజయం సాధించింది. దాంతో ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అంతే కాదు ఆ సినిమాలో చాలా మంది స్టార్స్ కూడా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఆ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఇంతకూ ఆ సినిమా ఏదంటే.. ఎలాంటి అంచనాలు లేకండా వచ్చి సంచలన విజయం సాధించిన సినిమాలు చాలానే ఉన్నాయి. వాటిలో పిశాచి సినిమా ఒకటి. ఈ సినిమాకు మిస్కిన్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా తమిళ్ లో తెరకెక్కి తెలుగు లోనూ డబ్ అయ్యింది. ఇదొక హారర్ డ్రామా చిత్రం. పిశాచి సినిమా భారీ విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సీక్వెల్ లో చాలా మంది స్టార్స్ నటిస్తున్నారు. పిశాచి%%2 చిత్రంలో నటి ఆండ్రియా ప్రధాన పాత్రలో కనిపించనుంది. అలాగే మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలక పాత్రలో కనిపించనున్నారు. అలాగే ఈ సినిమాలో ఆండ్రియా బోల్డ్ గా నటించారని తెలుస్తోంది. ఓ సన్నివేశంలో ఆండ్రియా నగ్నంగా నటించారని తెలుస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. అయితే ఇప్పుడు ఈ మూవీ వివాదంలో చిక్కుకుందని తెలుస్తోంది. ఈ సినిమాను విడుదల చేసేందుకు అనుమతి ఇవ్వద్దొంటూ ఫ్లయింగ్ హార్స్ పిక్చర్స్ కంపెనీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఒప్పందం ప్రకారం తమకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదని ఆ కంపెనీ ఆరోపిస్తుంది. ఒప్పందం ప్రకారం రూ. 4.85 కోట్లు తమకు చెల్లించాల్సి ఉందని పేర్కొంది. దాంతో డబ్బు చెల్లించిన తర్వాతే సినిమాను రిలీజ్ చేసుకోవాలని కోర్టు తెలిపింది.




## పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు రారు..
# పచ్చి నిజాలు మాట్లాడిన అనుపమ

లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు ఇవ్వట్లేదా..? కనీసం ఓటిటి రేట్ కూడా ఇవ్వట్లేదా..? డిజిటల్ సంస్థలు పట్టించుకోవట్లేదా..? నిర్మాతలు కూడా లేడీ ఓరియెంటెడ్ అంటే వెనకడుగు వేస్తున్నారా..? ఈ డౌట్స్ అన్నీ ఇప్పుడెందుకు వచ్చాయబ్బా అనుకుంటున్నారా..? అయితే అనుపమ పరమేశ్వరన్ చేసిన ఈ కామెంట్స్ వినండి మీరే. పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు ఆడియన్స్ రారు.. స్క్రీన్స్ ఇవ్వరు.. ఓటిటి వాళ్లు కూడా పట్టించుకోరు అంటూ హార్ష్ రియాలిటీపై ఓపెన్ అయ్యారు ఈ బ్యూటీ. పరదా సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌లో అనుపమ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయిప్పుడు. టిల్లు స్క్వేర్ తర్వాత తెలుగులో మళ్లీ ఈమె సినిమా చేయలేదు.. తమిళ, మలయాళంలో బిజీ అయిపోయారు.

తాజాగా ఈమె నటిస్తున్న పరదా విడుదలకు సిద్ధమైంది. నిజం చెప్పాలంటే ఈ సినిమా ఎప్పట్నుంచో రెడీగానే ఉంది.. కాకపోతే థియేటర్స్ దొరకట్లేదు.. రిలీజ్ డేట్ కూడా దొరకట్లేదు.. ఇదే విషయాన్ని ధైర్యంగా చెప్పారు అనుపమ. ఆగస్ట్ 22న పరదా విడుదల కానుంది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రెగుల దర్శకుడు. అనుపమ కామెంట్స్‌తో ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాల పరిస్థితి ఎంత దారుణంగా ఉందనేది అర్థమవుతుంది. అయితే కథ బలంగా ఉంటే.. ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు కూడా రప్ఫాడిరచిన సందర్భాలు చాలా ఉన్నాయి. మరి పరదా ఏం చేస్తుందో చూడాలిక.

# టాలీవుడ్ ప్రముఖులకు ఈడీ సమన్లు








బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నలుగురు టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు సమన్లు జారీ చేసింది. హీరో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు సమన్లు పంపి.. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నెల 23న రానా దగ్గుబాటి, జులై 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మిని విచారణకు హాజరుకావాలని సూచించింది. ఇదే కేసులో పేరున్న మిగతా వారికి సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సలర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసి సమన్లు పంపింది. అక్రమ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తున్నది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటీనటులు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, ప్రణీత, మంచు లక్ష్మి, శ్రీముఖి, శ్యామల పేర్లున్నాయి.

యూట్యూబర్లు హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, లోకల్ బాయ్ నాని యూట్యూబ్ ఛానెల్‌తో సహా అనేక మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లు ఈ కేసులో ఉన్నాయి. బెట్టింగ్ యాప్స్‌తో మనీలాండరింగ్‌తో పాటు హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లుగా ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఇదే కేసులో గూగుల్, మెటా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడం, వెబ్‌సైట్ల లింక్స్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లుగా ఆరోపణలున్నాయి.

## రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతున్న మై బేబీ మూవీ..



కంటెంట్ ఉంటే చిన్న సినిమాలు అయినా.. డబ్బింగ్ సినిమాలు ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి నిరూపితమైంది. తమిళంలో సూపర్‌హిట్ అయిన డీఎన్ఏ మూవీ.. తెలుగులో మై బేబీ టైటిల్‌తో విడుదలై మంచి సక్సెస్‌ను అందుకుంది. అథర్వ, నిమిషా సాజయన్ హీరోహీరోయిన్లుగా నెల్సన్ వెంకటేశ్ దర్శకత్వంలో తెరకెక్కిన మై బేబీ సినిమా ఈ నెల 18వ తేదీన విడుదలైంది. రిలీజ్‌తోనే మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా రికార్డు కలెక్షన్లు సాధించింది. కేవలం మూడు రోజుల్లోనే రూ.35 లక్షలను వసూలు చేసి, ఇటీవల విడుదలైన చిన్న సినిమాల్లో పెద్ద విజయాన్ని సాధించింది. కాగా, ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి ఈ సినిమాను తెలుగులోకి తీసుకొచ్చాడు. ఈ సినిమాకు సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరించారు. కాగా, కొన్ని రోజుల విరామం తర్వాత మళ్లీ తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఎస్.కె. పిక్చర్స్, ఏ మాత్రం తన బ్రాండ్ ఇమేజ్‌ను తగ్గించుకోలేదు అని మళ్లీ నిరూపించుకుందని సురేశ్ కొండేటి తెలిపారు. ఒక మంచి కథతో వస్తే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు అనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. ఇంతటి గొప్ప విజయం ఇచ్చినందుకు, మళ్లీ మా ప్రయాణాన్ని ప్రారంభించే భరోసా కలిగించినందుకు తెలుగు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. సినిమా కథేంటంటే.. : ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన ఫస్ట్ లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. మరోవైపు దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకోకుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చేశారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మానసిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. ఆనంద్ ఈ నెట్‌వర్క్‌ని ఎలా కనిపెట్టాడు. దివ్య తనకి పుట్టిన బిడ్డని మార్చేశారు అని ఎలా తెలుసుకుంటుంది అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar,
Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in